ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
బుధవారం 23 ఆగస్టు 2017



మల్లన్న ఆలయ ప్రతిపాదిత

అభివృద్ధి పనులపై సమీక్ష

- హాజరైన దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి




అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి

4

బ్యాంకు ఖాతాల్లోకే ఉపాధి కూలి

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో మరోమార్పు చోటుచేసుకోనుంది. నగదురహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు మరోఅడుగు ముందుకు పడనుంది. ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు చెల్లించే కూలి (డబ్బు)ను ఇక నుంచి బ్యాంకుల ద్వారానే చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కూలీల నుంచి బ్యాంకుఖాతా నంబర్లు తీసుకుని, వాటికి ఆధార్ అనుసంధానం చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో కూలీల బ్యాంకుఖాతా, ఆధార్ కార్డు నంబర్‌ను సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది.

- సిద్దిపేట రూరల్



ఇక బ్యాంకుల ద్వారానే చెల్లింపు

5

- ఉపాధి కూలీకి ఆధార్ లింకు
- సెప్టెంబర్ 10 నుంచి ప్రక్రియ ప్రారంభం



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)



ఇక క్లీన్‌సిటీ

- సిద్దిపేటలో భూగర్భ డ్రైనేజీకి భారీగా నిధులు
- అమృత్ పథకం ద్వారా రూ.123 కోట్లు మంజూరు
- హరీశ్ చొరవతో సిద్దిపేటలో మరో అద్భుతం
- ఈ నిధులతో 80శాతం పనులు పూర్తయ్యే అవకాశం
- కోమటిచెరువు పార్కు కోసం రూ.1.62 కోట్లు

4



సిద్దిపేట పట్టణం

ప్రగతి భవనాలు రైతు వేదికలు

- జిల్లాలో 22 మండలాలు, 93 క్లస్టర్లు
- భవనాల నిర్మాణానికి స్థలాల పరిశీలనలో రెవెన్యూ అధికారులు
- రైతు సమాఖ్యల ఏర్పాటు

10లో

'క్లస్టర్ లెవెల్‌గేమ్స్'లో సత్తాచాటిన వర్గల్ విద్యార్థులు

- రీజినల్ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక
- అభినందించిన ఉపాధ్యాయ బృందం
- నవోదయలో ముగిసిన గేమ్స్

20లో



రీజినల్ స్థాయిలో జరిగే క్రీడలకు ఎంపికైన వర్గల్ నవోదయ బాలురు

లక్ష్మీవిలాస్

బ్యాంక్‌లో చోరీ

- రూ.97 వేల నగదు అపహరణ
- బ్యాంకుకు కన్నం వేసి లోపలికి చొరబాటు
- సీసీ కెమెరా, కంప్యూటర్లను ధ్వంసం చేసిన దొంగలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ నర్సింహారెడ్డి

3



బ్యాంకు లోపలికి వెళ్లేందుకు వేసిన కన్నం

ఇంటర్వ్యూ



వాణిజ్య బ్యాంకులకు దీటుగా

సహకార బ్యాంకులు

• డీసీసీబీ సీఈవో మంచి శ్రీనివాస్

జగదేవ్‌పూర్: వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు సేవలను అందిస్తున్నాయని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో మంచి శ్రీనివాస్ తెలిపారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

సహకార బ్యాంకుల పనితీరు ఎలా ఉంది ?

వాణిజ్య బ్యాంకులకు ఏమాత్రం తీసిపోకుండా సహకార బ్యాంకలుఉ దీటుగా పనిచేస్తున్నాయి. వాటికన్నా మా బ్యాంకుల్లో అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నాం.

కొత్తగా ఎన్ని శాఖలు ప్రారంభించారు ?

ఉమ్మడి జిల్లాలో కొత్తగా 15బ్యాంకులు మంజూరయ్యాయి. ఇప్పటికే పది శాఖలను ప్రారంభించాం. ఈ నెలాఖరులోగా అన్ని శాఖలను ప్రారంభిస్తాం.

పాడి పరిశ్రమకు రుణాలిస్తున్నారా?

నాబార్డు సహకారంతో పాడి పరిశ్రమకు రుణాలిస్తున్నాం. రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి రుణాలిస్తున్నాం. సిద్దిపేట జిల్లాలోని 3500 గ్రూపులకు రుణాలిచ్చాం.

సహకార బ్యాంకుల్లో లాకర్ సౌకర్యం ఉందా?

నూతనంగా ఏర్పాటు చేస్తున్న సహకార బ్యాంకుల్లో డిజిటల్ లాకర్ల సౌకర్యం కల్పిస్తున్నాం. ఉమ్మడి జిల్లాలో ఏ బ్యాంకుల్లో లేని విధంగా డిజిటల్ లాకర్‌లు ఏర్పాటు చేశాం.

ఖాతాదారులకు గృహ రుణాలను ఇస్తున్నారా ?

గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు గృహ రుణాలు కూడా ఇస్తున్నాం. అలాగే విదేశాల్లో చదువుకునే వారికి కూడా ఎడ్యుకేషన్ లోన్స్ ఇస్తున్నాం.

చిరు వ్యాపారులకు ఎలాంటి రుణాలందిస్తున్నారు ?

సహకార బ్యాంకుల ద్వారా చిరు వ్యాపారులకు రుణాలివ్వడానికిగానూ స్వయం కృషి పథకం ప్రవేశపెట్టాం. ఈ పథకం ద్వారా చిరు వ్యాపారులకు రూ. 50 వేల నుంచి రూ. 2లక్షల వరకు రుణాలు ఇస్తున్నాం.

సేద్యం

ఓ యువకుడు ప్రైవేటు కొలువు చేస్తూనే, ఆధునిక పద్ధతులతో పంటలను సాగుచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. గ్రామంలో అందరికంటే భిన్నంగా పందిరిసాగు విధానం ద్వారా కూరగాయలను పండిస్తూ అధిక దిగుబడులను సాధిస్తున్నాడు. అలాగే వరి, మొక్కజొన్నవంటి పంటలనూ సాగు చేస్తున్నాడు. అన్ని పంటల్లోనూ అధిక దిగుబడులను సాధిస్తున్నాడు.



బీర కాయలను తెంపుతున్న రైతు నర్సింలు

పందిరి సాగుతో..

లాభాల బాటలో!

• కూరగాయల సాగు ద్వారా అధిక ఆదాయం పొందుతున్న యువకుడు
• ప్రైవేటు కొలువు చేస్తూనే పంటల సాగులో రాణింపు

తూప్రాన్‌రూరల్ : అంబటి నర్సింలుది తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామం. ఈయన ఐడీఏ బొల్లారం ప్రాంతంలోని ప్లయివుడ్ ఫర్నీచర్ కంపెనీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. రోజూ ఇంటి వద్ద నుంచే రాకపోకలు చేస్తాడు. ఉదయాన్నే పొలం దగ్గరకు వెళ్లి అక్కడంతా కలియతిరిగి సాగవుతున్న పంటలను చూసుకొని కంపెనీకి వెళ్తారు. సాయంత్రం రాగానే నేరుగా పొలం దగ్గరకు వెళ్లి అటునుంచి ఇంటికి వెళ్తారు. కూరగాయలు చేతికొచ్చినపుడు పొద్దున్నే వాటిని గంపల్లో నింపుకొని మార్కెట్‌కు తీసుకుపోయి అమ్ముకొని వచ్చిన తర్వాత కంపెనీకి పోవడం ఆయన దినచర్య. పంటలు వేసిన తర్వాత పొలం పనులను అతని భార్యనే చూసుకుంటారు. కూలీలతో పనిచేయించడం, పంటలకు కావాల్సిన ఎరువులను చల్లించడం, కలుపుతీయించడం, కూరగాయలను కోయించడం లాంటి వ్యవసాయ పనులను ఆమెనే చూసుకుంటారు. దంపతులిద్దరూ కలిసి రోజంతా కష్టపడుతూ సంతోషంగా జీవనం సాగిస్తున్నారు. ఈయనకున్న రెండకరాల పొలంలో ఎకరంబావు భూమిలో మూడేళ్ల క్రితం కూరగాయలు పండించేందుకు పందిళ్లు వేశారు. ఇందుకు ఎకరాకు రూ.2లక్షల వరకు ఖర్చు రాగా అందులో ప్రభుత్వం సగం సబ్సిడీని అందించింది. పశువుల ఎరువు, కోడి ఎరువు లాంటి సేంద్రియ ఎరువులను వాడుతున్నారు. మూడేళ్ల నుంచి డ్రిప్ విధానం ద్వారా పందిళ్లతో బీర, కాకర, సొరకాయలను పండిస్తున్నాడు. యేడాదిలో మూడుసార్లు క్రాప్ తీస్తున్నాడు. పందిరి కింద విత్తనాలు నాటే ప్రదేశంలో కాలువలు తీసి అందులో ఎకరాకు 30 టన్నుల కోడి, పశువుల ఎరువులను చల్లి సాగుకు సిద్ధం చేసుకుంటాడు. మేడ్చల్ జిల్లాలో పందిరి విధానంతో ఎక్కువగా కాయకూరలను సాగుచేసే తూంకుంట ప్రాంతం నుంచి విత్తనాలను తీసుకొచ్చి ప్రైవేటు నర్సరీల నిర్వాహకులకు ఇస్తారు. వారు 21రోజుల పాటు మొక్కలను పెంచి ఇస్తారు. వాటిని తీసుకొచ్చి కూలీల చేత నాటిస్తారు. నర్సింలు ఎక్కువగా గోల్డన్ రకం బీర, వీన్‌ఆర్ రకం కాకర, సొరకాయ విత్తనాలను వాడుతున్నాడు. వాటితో పాటు పక్కన కొంత భూమిని కౌలుకు తీసుకొని అందులో వరి, మొక్కజొన్న పంటలను వేశాడు. మే చివరి వారంలో బీర మొలకులను నాటితే 40 రోజుల తర్వాత కాయకాయడం ప్రారంభమవుతుంది. రెండు నెలల వరకు (జూలై వరకు) పంట ఉంటుంది. ప్రస్తుతం సాగులో ఉన్న బీరకాయలకు మంచి గిట్టుబాటు ధర ఉంది. రోజుకు 4క్వింటాళ్ల కాయలు కోతకు వస్తాయి. ఈ పంట కాపు అయిపోయాక ఆగస్టు రెండో వారం తర్వాత కాకర సాగుకు సిద్ధమవుతారు. ఈ రకంగా పందిరిసాగుతో యేడాదికి మూడు పంటలు తీస్తూ అన్ని ఖర్చులు పోనూ పంటకు రూ. లక్ష వరకు సంపాదిస్తున్నట్లు నర్సింలు చెప్పాడు. ఈయన విత్తనాలను తూంకుంట నుంచి తీసుకొస్తారు, పురుగుల మందులను మాత్రం కిసాన్ కాల్ సెంటర్ అందించే సలహాలతో తీసుకొచ్చి 15 రోజులకొకసారి పిచికారీ చేస్తాడు. గత రబీ సీజన్‌లో నర్సింలు రెండెకరాల వరిపంటను సాగుచేశాడు. ఎకరాకు 38 క్వింటాళ్ల దిగుబడితో మండలంలోనే ఆదర్శంగా నిలిచాడు.



తెంపిన బీరకాయలను బాక్సుల్లో నింపుతున్న దృశ్యం



బీరకు మందులు పిచికారీ చేస్తున్న దృశ్యం

అదను ప్రకారం సాగు చేస్తే మంచి లాభాలు



కాయగూరలను ఏప్రిల్, మే నెలల్లో సాగుచేస్తే అధిక దిగుబడులు, లాభాలు వస్తాయి. సేంద్రియ ఎరువులతో, డ్రిప్ పద్ధతిని ఉపయోగించి సాగుచేయడం అలవాటు చేసుకుంటే మంచిది. ఒక్కసారి లాభాలు కనిపిస్తే ఇక కూరగాయ సాగును వదులుకోరు. ప్రభుత్వం సబ్సిడీపై చిన్న ట్రాక్టర్‌ను అందిస్తే బాగుంటుంది. పందిరిసాగు గురించి దరఖాస్తు చేస్తే మండలంలోనే మొదటిసారి నాకే సబ్సిడీ మంజూరైంది. సద్వినియోగం చేసుకున్నా.

\- నర్సింలు

సాగు పనులంటే ఎంతో ఇష్టం

మా ఆయనకైనా, నాకైనా పొలం పనులంటే చాలా ఇష్టం. వ్యవసాయ పనులన్నీ నేనే చూసుకుంటా. కూరగాయల సాగుతో మంచి ఆదాయం వస్తుంది. కొత్త పద్ధతులతో సాగు చేస్తున్నందున దిగుబడులు కూడా మంచిగొస్తున్నాయి. వరిపంటలతో పాటు కూరగాయ పంటలను వేస్తున్నందున కష్టం ఎక్కువవుతున్నా ఎపుడూ పైసలు చేతిలో కనిపిస్తున్నాయి. నా భర్త సెలవు రోజుల్లో పూర్తిగా పొలం పనులే చూసుకుంటాడు.

\- జ్యోతి (నర్సింలు భార్య)

నూతన జిల్లాల వారీగా డీఎస్సీని ప్రకటించాలి

• కొత్త జిల్లాల డీఎస్సీ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి మహబూబ్‌అలీ

ఉద్యోగపర్వం



నూతన జిల్లాల వారీగా డీఎస్సీని ప్రకటించాలి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు త్వరలో ప్రభుత్వం ప్రకటించనున్న డీఎస్సీని కొత్త జిల్లాలను దృష్టిలో ఉంచుకుని ప్రకటించాలి. మూడేళ్లుగా నిరుద్యోగులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నా.. ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేయలేదు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని న్యాయస్థానాలు ఆదేశించినా ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తోంది. ప్రభుత్వ తీరుపై న్యాయస్థానాలు ఎన్ని మొట్టికాయలు వేసిన నేతల్లో చలనం లేదు. కొత్త జిల్లాల ప్రకారం నియామకాలు చేపట్టి మారుమూల సరిహద్దు ప్రాంతాల సమగ్రాభివృద్ధికి అవకాశం కల్పించాలని కోరుతున్నాం. కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారానే సమగ్ర తెలంగాణ అభివృద్ధి సాధ్యమని భావించిన సీఎం కేసీఆర్ అదే తరహాలో డీఎస్సీ నియామకాలు చేపడితేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుంది.

\- పుల్‌కల్


వేంకటేశ్వరుడి సన్నిధిలో పెళ్లి.. పదికాలాలు పదిలం

భక్తి

• బెల్లంకొండ శ్రీనివాసచార్యులు, కల్యాణ సుందర వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి



పుల్‌కల్ మండలం సింగూరు గ్రామంలో వెలసిన కల్యాణ సుందర వెంకటేశ్వరస్వామి ఆలయంలో పెళ్లిళ్లు నిర్వహిస్తే పదికాలాల పాటు పదిలంగా ఉంటాయి. ధూప, దీప, నైవేద్యాలతో, నిత్య కల్యాణం, పచ్చతోరణంలా విరాజిల్లుతున్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. సింగూరు వేంకటేశ్వర స్వామి ఆలయంగా ఇది ప్రసిద్ధి చెందింది. సంగారెడ్డితో పాటు జోగిపేట, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడికి వస్తుంటారు. సమీపంలోనే ప్రాజెక్టు ఉండటంతో సందర్శకుల తాకిడి ఎక్కువ. సింగూరు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో దాదాపు ముప్పై ఏళ్ల క్రితం నీటి పారుదల శాఖ అధికారులు, అప్పటి కాంట్రాక్టర్లు అందజేసిన విరాళాలతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆలయ ప్రాంగణంలో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలతో పాటు రాజకీయ పార్టీల నాయకులు సభలు, సమావేశాలు సైతం నిర్వహిస్తుంటారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు సంబంధించిన ఉసిరి, రాగి, మేడి చెట్లు ఉండటంతో ఆయల దర్శనకు వచ్చిన భక్తులు ఆయా చెట్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. దీంతో మనశ్శాంతి, ఆరోగ్యం లభిస్తుంది. రుణబాధలు దూరమవుతాయి.



\- పుల్‌కల్

లక్ష్మీ విలాస్ బ్యాంక్‌లో చోరీ

• బ్యాంకు గోడకు కన్నం వేసి చొరబడిన దుండగులు • సీసీ కెమెరా కంప్యూటర్ల ధ్వంసం
• 97 వేల నగదు అపహరణ • బ్యాంకును పరిశీలించిన ఏసీపీ నర్సింహారెడ్డి

సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల పరిధిలోని లక్ష్మి విలాస్ బ్యాంకులో మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. బ్యాంక్ వెనక భాగంలో ఉన్న గోడకు దుండగులు కన్నం వేసి లోపలికి చొరబడ్డారు. తమ గుర్తులు కనిపించకుండా బ్యాంకు లోపలున్న సీసీ కెమెరాలు, కంప్యూటర్లను ధ్వంసంచేశారు. లాకర్ రూం తెరిస్తే మోగే అలారంను కూడా వారి చేతిలో ధ్వంసమయింది. బ్యాంకు కాగితాలను చిందర, వందర చేశారు. లాకర్ రూం తెరిచి బీరువాను బయటకు తెచ్చారు. అందులోని కాగితాలను చెల్లాచెదురుగా పడేశారు. లాకరును తెరిచే ప్రయత్నం చేసినా తెరుచుకోకపోవడంతో బ్యాంక్ డ్రాలో ఉన్న 97వేల రూపాయల నగదు, పది రూపాయల కాయిన్స్ ఎత్తికెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. కాగా, బ్యాంక్ పక్కన మెకానిక్ షెడ్



వివరాలు తెలుసుకుంటున్న సీఐ సైదులఉ

నిర్వాహకులు అర్ధరాత్రి బ్యాంక్‌లో చప్పుడును విని పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకునేలోపే అప్రమత్తమైన దుండగులు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. బ్యాంకు గురించి పూర్తిగా తెలిసిన వారే చోరీకి పాల్పడి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, దొంగతనం జరిగిందని తెలుసుకున్న ఖాతాదారులు బ్యాంకుకు చేరుకున్నారు. లాకర్ తెరుచుకోలేదని, వారి వస్తువులు, డబ్బులు సురక్షితంగా ఉన్నాయని బ్యాంకు అధికారులు తెలపడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఏసీపీ నర్సింహారెడ్డి, రూరల్ సీఐ సైదులు, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తమ సిబ్బందితో బ్యాంకులో దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీం రంగంలోకి దిగి దుండగుల వేలి ముద్రలను, షూ ప్రింట్‌ను, పాద ముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

బ్యాంకులు పటిష్ట భద్రతను ఏర్పరచుకోవాలి

బ్యాంకులకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేసుకోవాలని ఏసీపీ నర్సింహారెడ్డి సూచించారు. బ్యాంకులు 24 గంటలు సెక్యూరిటీగార్డ్‌ను నియమించుకోవాలన్నారు. లాకర్ రూంలకు పటిష్టమైన భద్రతను ఏర్పరచుకోవాలన్నారు. సెక్యూరిటీ లేకుండా బ్యాంకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.

ఇంటర్వ్యూ

'గుడుంబా' మానేస్తే ఉపాధి కల్పిస్తాం



• గజ్వేల్ ఎక్సైజ్ సీఐ బి. ప్రభావతి

జగదేవ్‌పూర్: గుడుంబా వ్యాపారాన్ని మానేసిన వారికి ఉపాధి కల్పిస్తున్నట్లు గజ్వేల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రభావతి పేర్కొన్నారు. ఆ వివరాలను శనివారం ఆమె 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

సర్కిల్ పరిధిలో గుడుంబా వ్యాపారం సాగుతోందా?

గతంలో ఈ ప్రాంతంలో వ్యాపారం జరిగేది. ప్రస్తుతం ఎక్కడా లేదు. గజ్వేల్‌ను గుడుంబా రహిత సర్కిల్‌గా ప్రకటించాం.

ఎక్సైజ్ కేసులు నమోదు అవుతున్నాయా?

సర్కిల్ పరిధిలో ఎక్సైజ్ కేసులు లేవు. దీనికి తాము, సిబ్బంది చేసిన కృషి ఫలితంగా 10 నెలలుగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు.

వ్యాపారాన్ని మానేసిన వారికి ప్రోత్సాహకం అందించారా?

వ్యాపారం మానేసిన వారిపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక చొరవ చూపుతున్నది. వారికి బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో రుణాలనందించి ఉపాధి కల్పిస్తున్నాం. సర్కిల్ పరిధిలో ఐదుగురికి రూ. 2లక్షల చొప్పున బీసీ కార్పొరేషన్ నుంచి రుణాలను మంజూరుచేయించాం.

బెల్టు షాపుల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

బెల్టు షాపులపై దాడులు చేస్తున్నాం. నిర్వాహకులను అరెస్ట్ చేసి కౌన్సిలింగ్ ఇస్తున్నాం. బెల్టుషాపులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

హరితహారంలో శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటుతున్నారా?

ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్నాం. లక్ష ఈత మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 50వేల మొక్కలను నాటాం.

26 నుంచి రాజీవ్ స్వగృహ ఇళ్లకు ఆన్‌లైన్ బుకింగ్

• ప్రభుత్వోద్యోగులు స్పందించకుంటే ఇతరులకు అవకాశం

హైదరాబాద్: రాజీవ్ స్వగృహ ప్రాజెక్టు ద్వారా నిర్మించిన ఇళ్లను ప్రభుత్వోద్యోగులకు కేటాయించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈనెల 26 నుంచి ఆన్‌లైన్ బుకింగ్‌లను ప్రారంభించనున్నారు. ముందుగా ప్రకటించినట్టుగానే కేవలం మూడు నెలల గడువును మాత్రమే ఇవ్వనున్నారు. మూడు నెలల్లో ఉద్యోగులు ఇళ్ల కొనుగోలుకు నమోదు చేసుకోకపోతే వీటిని ఇతరులకు అమ్మాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. రాజీవ్ స్వగృహ ఇళ్లను ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించిన నాటి నుంచే ఉద్యోగులు వాటి ధరల పట్ల కాస్త నిరాసక్తిగానే ఉన్నారు. గత కొంత కాలం క్రితం కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు వెళ్లి ధరల విషయంలో కొంత వెసులుబాటు కల్పించాలని కోరినా ప్రభుత్వం ససేమిరా అంది. పారదర్శకంగానే ఇళ్లను విక్రయించడానికి రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తరపున ఆన్‌లైన్ ప్రక్రియను సెక్రటేరియట్‌లో గృహ నిర్మాణ శాఖ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతు మీదుగా ప్రారంభించనున్నారు. దీనికోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రత్యేక అప్లికేషన్‌ను అభివృద్ధిచేసింది. స్వగృహ కార్పొరేషన్ అన్ని మౌలిక సదుపాయాలతో ఫ్లాట్‌లను నిర్మించింది. ప్రస్తుతం 2750కి పైగా ఫ్లాట్‌లు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొదటి దశలో బండ్లగూడలో 2245 ఫ్లాట్‌లను, పోచారంలో 1474 ఫ్లాట్లను అధికారులు విక్రయించనున్నారు. బండ్లగూడలో నిర్మాణం పూర్తిచేసుకున్న ఇళ్లకు చ.అడుగుకు 1900 రూపాయలుగా, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్స్‌కు 1700 రూపాయలుగా నిర్ణయించారు. అలాగే పోచారంలో నిర్మాణం పూర్తయిన ఫ్లాట్స్‌కు చ.అడుగుకు 1700 రూపాయలు, సెమీ ఫినిష్ట్ వాటికి 1500 రూపాయలుగా నిర్ణయించారు. ఈ ఫ్లాట్‌ల అమ్మకం ద్వారా ప్రభుత్వానికి దాదాపు 545 కోట్ల రూఆపయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

పూర్ణిమ 'తెలంగాణ రత్న'

చేర్యాల: విధి నిర్వహణతో పాటు సామాజిక రంగాల్లో రాణిస్తున్నందుకు చేర్యాల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పూర్ణిమను తెలంగాణ రత్న అవార్డుకు ఎంపికచేసినట్లు అర్పిత సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ మురళి మంగళవారం తెలిపారు. వచ్చేనెలలో పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు.

'బోర్లు' మూసి..గుంతలు పూడ్చేశారు

• ఆంధ్రజ్యోతి కథనంతో కదలిన యంత్రాంగం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వర్గల్: జనావాసాల్లో నోరు తెరిచిన బోర్లపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'బోర్లు మూయలే, గుంతలు మూయలే' కథనంతో మంగళవారం గ్రామస్థాయిలో అధికారులు అప్రమత్తమయ్యారు. తెరచి ఉన్న బోరు బావులను పూడ్చేయడానికి అధికార యంత్రాంగంతో పాటు సిబ్బంది కదిలారు. వర్గల్ మండల కేంద్రంలో తెరిచి ఉన్న బోర్లను మూసేశారు. వర్గల్ పంచాయతీ పరిధిలో నిరుపయోగంగా ఉన్న 14 బోర్లు బావులను మూసివేసినట్లు గ్రామ కార్యదర్శి నాగభూషణం తెలిపారు. ఉపయోగంలో ఉన్న బోరు బావి వద్ద ప్రమాదాల నివారణకు కంచెను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ప్రమాదాలు జరగకుండా ఏర్పడిన గుంతలను పూడ్చేస్తున్నామన్నారు. కాగా, గ్రామంలో ఎవరైనా బోరు వేయాలనుకుంటే ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సూచించారు.



వృథాగా ఉన్న బోరును మూసేసిన అధికారులు

అనుమతి లేకున్నా రికార్డుల అప్పగింత

• జూనియర్ అసిస్టెంట్‌ను నిర్బంధించిన రైతు

మద్దూరు: తహసీల్దారు కార్యాలయం నుంచి భూ సంబంధిత రికార్డులను ఎలాంటి అనుమతులు లేకుండా కాసుల కక్కుర్తికి భూ వివరాలను తారుమారు చేసేందుకు జూనియర్ అసిస్టెంట్ ప్రయత్నిస్తున్నాడని ఆరోపిస్తూ ఓ రైతు అసిస్టెంటును కార్యాలయంలో ఉంచి తాళం వేసిన ఘటన మద్దూరులో చర్చనీయాంశంగా మారింది. మద్దూరుకు చెందిన ఓ రైతుకు సంబంధించిన భూమి విషయమై పంచాయతీలో గొడవ జరుగుతున్నది. దీంతో ఆ రైతుకు రికార్డుల్లో ఉన్న భూ వివరాలకు సంబంధించి జిరాక్స్‌లు అవసరమేర్పడటంతో జూనియర్ అసిస్టెంట్ జమాలొద్దీన్‌ను సంప్రదించాడు. దీంతో జూనియర్ అసిస్టెంట్ ఎలాంటి దరఖాస్తు తీసుకోకుండానే మద్దూరు గ్రామానికి చెందిన భూ సంబంధిత రికార్డులన్నింటిని కార్యాలయ గది నుంచి భద్రంగా సదరు వ్యక్తికిచ్చి పంపించాడు. ఈ విషయం తెలుసుకున్న రైతు షరిఫుల్‌హసన్ తహసీల్ కార్యాలయానికి వెళ్లి జూనియర్ అసిస్టెంట్ జమాలొద్దీన్‌ను నిలదీశాడు. అనుమతి లేకుండా రికార్డులను ఎలా అందిస్తావని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆర్ఐ సంతోష్ సమక్షంలోనే జూనియర్ అసిస్టెంట్‌ను బంధించి రికార్డుల గదికి తాళం వేశాడు. ఆర్ఐ జోక్యం చేసుకుని జూనియర్ అసిస్టెంట్‌ను విడిపించి, రికార్డులు వెంటనే తెప్పించాలని డిమాండ్ చేశారు. రికార్డులు తీసుకెళ్లిన వ్యక్తి గురించి రెండు గంటలకు పైగా ఆరా తీసినా ఆచూకి దొరకలేదు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు రైతు షరిపుల్‌హసన్ తెలిపారు. జూనియర్ అసిస్టెంట్‌తో పాటు కార్యాలయ అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



జూనియర్ అసిస్టెంట్‌ను బంధించిన రైతు

తడ్కపల్లి గ్రామ పంచాయతీ రికార్డులు సీజ్

సిద్దిపేట రూరల్: సిద్దిపేట మండలం తడ్కపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను మంగళవారం ఈవోఆర్డీ వేదవతి సీజ్ చేశారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని, వార్డు సభ్యుల సంతకాలు ఫోర్జరి చేసి వెంచర్, పౌల్ట్రీ ఫాం నిర్మాణాలకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అనుమతులు ఇచ్చారని, పంచాయతీకి చెందిన చెట్లను విక్రయించగా వచ్చిన డబ్బులను సొంతానికి వాడుకున్నారని ఆరోపిస్తూ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీడీవో సమ్మిరెడ్డి విచారణకు ఆదేశించారు.

మండల ఈవోఆర్డీ మంగళవారం గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. రికార్డుల నమోదుకు, సర్పంచ్ ఇచ్చిన సమాధానాలకు పొంతన లేకపోవడంతో వాటికి సంబంధించిన బిల్లులను పరిశీలించేందుకు రికార్డులను సీజ్ చేస్తున్నట్లు ఈవోర్డీ తెలిపారు. ఇప్పటి వరకు సేకరించిన వివరాలను ఎంపీడీవోకు నివేదిస్తామని ఆమె తెలిపారు.

'కోదండరాంపై నోరు జారితే గుండు కొడతాం'

నంగునూరు: కోదండరాంపై హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి నోరు జారితే ఊరుకునేది లేదని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, నంగునూరు సర్పంచ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేవులపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం నంగునూరులో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, జేఏసీ ప్రజల కోసం పనిచేస్తున్నాయన్నారు. కోదండరాం చేపట్టిన స్ఫూర్తియాత్రను అడుగడుగునా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. నాయిని నర్సింహారెడ్డి కోదండరాంపై విమర్శలు మానుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠంచెబుతారన్నారు.

సిద్దిపేటలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి కృషి

• మునిసిపల్ చైర్మన్ రాజనర్సు

సిద్దిపేట టౌన్: పట్టణంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మునిసిపల్ చైర్మన్ రాజనర్సు చెప్పారు. మంగళవారం స్థానిక 28వ వార్డు కౌన్సిలర్ కంటెం రాజు, మరో కౌన్సిలర్ తెల్జిర్ శ్రీనివాస్‌లతో కలిసి ఆయన వార్డులో పర్యటించారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో వార్డుల్లో నెలకొన్న సమస్యలన్నింటికి శాశ్వత పరిష్కారం చూస్తామన్నారు. ఆయనవెంట మునిసిపల్ డీఈ లక్ష్మణ్, టీఆర్ఎస్ నాయకులు శేషు తదితరులున్నారు.

లచ్చపేటలో జూదరుల అరెస్టు

దుబ్బాక: దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని లచ్చపేట వార్డులో ఆరుగురు పేకాటరాయుళ్లను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం సాయంత్రం ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్టుచేశారు. వారి నుంచి 24వేల651 రూపాయాలు, 6 సెల్ ఫోన్లు స్వాధీనంచేసుకున్నారు. పేకాట ఆడేవారి సమాచారం తమకు అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ దుబ్బాక ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

మల్లన్న సాగర్ నిర్వాసితులకు పరిహారం


పూజలు చేస్తున్న కలెక్టర్

కొండపాక : కొమురవెల్లి మల్లన సాగర్ రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన రైతులు స్థిరాస్తుల పరిహారం త్వరలోనే అందిస్తామని జిల్లా కలెక్టర్ వెంకట్రామరెడ్డి తెలిపారు. కొండపాక మండలం మర్పడగలోని విజయదుర్గాసమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు పలు విషయాలు తెలిపారు. మల్లన్న సాగర్ భూ సేకరణ మరికొంత ఉందని, భూములు ఇవ్వని వారికి 2013 చట్టం ప్రకారం పరిహారం బ్యాంకుల్లో జమ చేస్తామని ఈ ప్రక్రియ నెల రోజుల్లో జరుగుతుందన్నారు. ఇంతకు ముందే భూములు ఇచ్చిన రైతుల స్థిర ఆస్తుల పరిహారం త్వరలోనే ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు ఒక్క మొక్క కూడా చనిపోకుండా కాపాడిన గ్రామాలకు రూ. 25 వేలు ప్రోత్సాహకం అందిస్తామన్నారు. మొక్కలను కాపాడే వారికి సైకిళ్లు ఇస్తున్నట్లు తెలిపారు.

మర్పడగ క్షేత్రంలో కలెక్టర్ దంపతుల ప్రత్యేక పూజలు

కొండపాక మండలం మర్పడగలోని విజయదుర్గసమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో కలెక్టర్ వెంకట్రామరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర వ్యవస్థాపకులు చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామికి విజయదుర్గా మాతకు పూజలు చేయించారు. కలెక్టర్ దంపతులను హరినాథశర్మ ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం క్షేత్రం ఆవరణలో కలెక్టర్ సతీమణి మొక్కను నాటారు.

మల్లన్న ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష

• దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి రాక

చేర్యాల : ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయ సందర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం గతంలో ప్రతిపాదించిన పలు అభివృద్ధిపనుల నిర్వహణపై దేవాదాయశాఖ ఉన్నతాధికారులు మంగళవారం సమీక్షించారు. ఈమేరకు దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి, ఎస్.ఈ.వెంకటరమణ, ఈఈ పురుషోత్తంలు మల్లన్న ఆలయాన్ని సందర్శించి అభివృద్ధి పనుల సంబంధిత విషయమై సమీక్షించారు. ఈ విషయమై దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి ప్రతిపాదిత పనుల నిర్వహణకు సంబంధించిన స్థలపరిశీలన జరిపారు. 100గదుల సత్రం నిర్మాణాన్ని మాస్టర్‌ప్లాన్‌లో పొందుపరచాలని సూచించారు. ఈసందర్భంగా ఈవో రామకృష్ణారావు, సూపరింటెండెంట్ రావుల సుదర్శనం తదితరులుఉన్నారు.

జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు బడుల్లో ఉచిత విద్యనందించాలని ఉత్తర్వులు

సిద్దిపేట టౌన్ : సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యనందించాలని డీఈవో కృష్ణారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఇటీవల జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు బడుల్లో ఉచిత విద్యనందించేలా ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రి హరీశ్‌రావు, డీఈవోలకు వినతిపత్రం అందించారు. జర్నలిస్టుల పిల్లలందరికీ ఉచిత విద్య అందించాలని అన్ని ప్రైవేటు పాఠశాలలకు డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రి హరీశ్‌రావుకు, డీఈవోకు జర్నలిస్టు సంఘం ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు టీయూడబ్ల్యూఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కె.రంగాచారి, ఎల్.రవిచంద్ర,రాజిరెడ్డి, పాండు, యాదవరెడ్డి, అరుణ్, దుర్గారెడ్డి, రాజు, రఘునందన్, సుభాష్, శ్రీనివాస్‌రెడ్డి, నెల్లుట్ల రమణారావు, చంద్రమౌళి, నంట శ్రీనివాస్, స్వామి, మజ్జు, సత్యనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీరాం, వెంకటేశ్వర్లు, ఖలీముర్రహమాన్, ఫయాజ్ హఫీజ్ , యూసుఫ్, మైసారెడ్డి, జనార్దన్, పరమేశ్వర్, అశోక్, యాదగిరి, శ్రీనివాస్ తెలిపారు.

ఇక సిద్దిపేట క్లీన్ సిటీ

- భూగర్భ డ్రైనేజీకి భారీగా నిధులు
- అమృత్ పథకం ద్వారా రూ.123 కోట్లు మంజూరు
- హరీశ్ చొరవతో సిద్దిపేటలో మరో అద్భుతం
- ఈ నిధులతో 80శాతం పనులు పూర్తయ్యే అవకాశం
- కోమటిచెరువు పార్కు కోసం రూ.1.62 కోట్లు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట: సిద్దిపేట పట్టణానికి మరో వరం మంజూరైంది. పట్టణంలో దోమలు, ఈగలు లేకుండా సంపూర్ణ పారిశుధ్య ప్రాంతంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగు ముందుకు పడింది. పట్టణంలో విచ్చలవిడిగా ఉన్న మురికి కాలువలను కనుమరుగు చేసి భూగర్భ డ్రైనేజీని నిర్మించడంతోపాటు రహదారులను వెడల్పు చేసే కార్యక్రమం ఇక పరుగులు పెట్టనుంది. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో భారీగా నిధులు మంజూరయ్యాయి.

క్లీన్ సిటీగా మారనున్న సిద్దిపేట

పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించేందుకు గత కొన్నేళ్లుగా మంత్రి హరీశ్‌రావు సంకల్పిస్తున్నారు. పట్టణ జనాభా దిన్నాదిన అభివృద్ధి చెందుతున్న క్రమంలో పెద్ద సంఖ్యలో గృహాలు వెలుస్తున్నాయి. గతంలో వేసిన రహదారులు ఇరుకుగా మారాయి. మురికి కాలువలు కూడా విస్తరించడంతో వాహనాల రాకపోకలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ వర్షాల సమయంలో లో తట్టు ప్రాంతాలు వరద మయం అవుతున్నాయి. ఈ పరిస్థితుల నుంచి గట్టెక్కడానికి పట్టణంలో భూగర్భ డ్రైనేజీని నిర్మించాలని మంత్రి హరీశ్‌రావు తలంచారు. పారిశుధ్యం, హరిత హారం, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సిద్దిపేటను దోమలు లేని నగరంగా తీర్చిద్దిద్దుతానని చెపుతూ వచ్చారు. ఆ దిశగా కసరత్తు చేసి పలు మార్లు కేంద్రానికి విన్నవించారు. ఆయన విన్నపాలకు ఎట్టకేలకు ఫలితం దక్కింది.

సిద్దిపేటకు రూ.124.59 కోట్లు మంజూరు

అమృత్ పథకం కింద సిద్దిపేట పట్టణానికి రూ.124.59 కోట్లు మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో తొలి దశలో రూ.18 కోట్లు మంజూరు కాగా వీటితో వర్షపు నీటిని మళ్లించడం కోసం కాలువలు నిర్మించారు. అదే విధంగా నీటి శుద్ధీకరణ ప్లాంటు ఏర్పాటుకు వెచ్చించారు. అదే విధంగా రెండో విడతలో అమృత్ పథకం ద్వారానే రూ.49 కోట్లు మంజూరయ్యాయి. వీటితో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించడానికి టెండర్లు కూడా ప్రకటించారు. త్వరలో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ దశలోనే రూ. 122.97 కోట్లు మళ్లీ మంజూరు కావడంతో ఇక భూగర్భ డ్రైనేజీ పనులు శరవేగంగా పరుగులు పెట్టే ఆస్కారం కనిపిస్తున్నది. ఈ నిధులతో డ్రైనేజీ పనులు 80శాతం పూర్తి కావడంతోపాటు ఎర్రచెరువు నుంచి చింతల్‌చెరువు, నర్సాపూర్ చెరువుకు వెళ్లే వరద నీటి కాలువ పనులు , సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం కూడా పూర్తవుతుంది. ఇక సిద్దిపేట పట్టణ పర్యాటక ధామంగా పేరొందిన కోమటిచెరువు ప్రాంతంలో రూ.1.62 కోట్లతో అద్భుతమైన పార్క్‌ను నిర్మించడానికి నిధులు సైతం మంజూరయ్యాయి.

సిద్దిపేటకే అధికంగా నిధులు

-మంత్రి హరీశ్‌రావు



అమృత్ పథకంలో సిద్దిపేట అభివృద్ధికి ఎక్కువగా నిధులు తెచ్చుకున్నాం. హైదరాబాద్, వరంగల్ నగరాల తర్వాత మన సిద్దిపేటకే అధిక నిధులు రావడం జరిగింది. ఈ నిధులతో సిద్దిపేట పట్టణాన్ని అద్భుతమైన క్లీన్ సిటీగా తీర్చిదిద్దుకోవచ్చు. ప్రజల సహకారంతో త్వరితగతీన భూగర్భ డ్రైనేజీని పూర్తి చేస్తాం. అదే విధంగా కోమటిచెరువును పట్టణ ప్రజల ఉల్లాసం కోసం మరింత సుందరీకరిస్తాం.

భూ సేకరణ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ వెంట్రామారెడ్డి

సిద్దిపేట రూరల్ : మల్లన్న సాగర్,కొండపోచమ్మ సాగర్‌ల నిర్మాణం కోసంచేపట్టిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంట్రామారెడ్డి అదేశించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉద్యానవన, ఆటవీ, అబ్కారీ, ఆర్‌డబ్ల్యూఎస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న భూ సేకరణలో గల సమస్యలను వెంటనే పరిష్కరించి భూ సేకరణ చేయాలన్నారు. ముంపునకు గురవుతున్న భూముల స్ట్రక్చర్ విలువను వెంటనే మదింపు చేయాలన్నారు. శనివారంలోపు పూర్తి చేయాలన్నారు. ముంపు భూములతో పాటు అసైన్డ్ భూముల వివరాలను కూడా సేకరించాలని సూచించారు. గ్రామాల వారీగా సమీక్షిస్తూ భూసేకరణకు సంబంధించిన ప్రాథమిక ప్రకటన జారీ చేయాలన్నారు. భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి బాధిత రైతులకు నష్టపరిహారం అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ పద్మాకర్, ఆర్డీవో ముత్యం రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్ చారి, ఆర్ అండ్ బీ జిల్లా అధికారి బాల్‌నర్సయ్య, ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

అధికారులు నైపుణ్యం కలిగి ఉండాలి

డీఆర్‌వో చంద్రశేఖర్

సిద్దిపేట రూరల్ : ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు వ్యక్తిగత , వృత్తిపరమైన, సామర్థ్యాన్ని కల్గి ఉండాలని సిద్దిపేట జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం , మర్రి చెన్నారెడ్డి, మానవ వనరులు అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సిద్దిపేట మండలం పొన్నాల గ్రామ పరిధిలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ - లర్నింగ్ శిక్షణ తరగతుల్లో డీఆర్‌వో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులలో సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన , మెరుగైన సేవలు అందించటంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ శిక్షణ ద్వారా నేర్చుకుంటామన్నారు. హర్యానా , మహారాష్ట్ర, తమిళనాడు , అస్సాం, పశ్చిమ బెంగాల్, తెలంగాణ రాష్ట్రాలు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- ఉత్సవాలకు భద్రత ఏర్పాటు చేస్తాం
- ఇన్‌చార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి

సిద్దిపేట క్రైం : ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. 25న ప్రారంభమయ్యే వినాయక ఉత్సవాలు , సెప్టెంబర్ 2 న జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్జీవోస్ భవన్‌లో మత పెద్దలు , కౌన్సిలర్లు , ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలను చట్ట ప్రకారం జరుపుకోవాలని ఏదైన సమస్య ఉంటే అందరూ కలిసి పరిష్కరించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దని ఏదైన సంఘటన జరిగితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. వినాయక మండపాలు ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా రోడ్డు పక్కన గల ఖాళీ స్థలంలో నిర్మించుకోవాలన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ నుంచి పర్మిషన్ తీసుకొని కరెంటును వినియోగించాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పద్మాకర్ మాట్లాడుతూ వినాయక ఉత్సవ భద్రత ఏర్పాట్లకు సంబంధించిన శాఖలతో సమావేశం ఏర్పాటుచేసి సుదీర్ఘంగా చర్చించి ఏలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. మునిసిపల్ చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం శాంతికి నిలయమని తెలంగాణ ఉద్యమంలోనే శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కల్గించలేదన్నారు. ఏసీపీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు ప్రారంభం అయినప్పటి నుంచి నిమ్మజ్జనం అయ్యే వరకు ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. మత పెద్దలు కౌన్సిలర్లు తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ముత్యంరెడ్డి , అడిషనల్ సీపీ బాబురావు, సీఐలు ఆంజనేయులు , శివశంకర్‌లు , ఎస్ఐలు రాజేంద్రప్రసాద్, గోపాల్ రావు, శ్రీనివాస్‌రెడ్డి , కౌన్సిలర్లు దూది శ్రీకాంత్ రెడ్డి , మంచ వేణుగోపాల్‌రెడ్డి, బోనాల నర్సింలురెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీ చంద్రశేఖర్‌రెడ్డి


హాజరైన ఉత్సవ కమిటీ సభ్యులు ,కౌన్సిలర్లు



నూతన కార్యవర్గంతో వంటేరు ప్రతాప్‌రెడ్డి

టీఆర్‌ఎస్‌ది మాటల గారడీ

- గాల్లో మేడలు కడుతున్న కేసీఆర్
- ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి

చిన్నకోడూరు : టీఆర్‌ఎస్‌ది మాటల గారడి అని.. కేసీఆర్ గాల్లో మేడలు కడుతూ కాలం వెళ్లదీస్తున్నారని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పార్టీ కార్యవర్గ ఎన్నిక సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రాజెక్టులపై నిర్దిష్టమైన ప్రణాళిక లేదన్నారు. కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామనడంలో అంతా సందేహమేనన్నారు. ప్రాజెక్టుల విధివిధానాలు వెల్లడించాలన్నారు. డబుల్ బెడ్‌రూంలు నిరుపేదలందరికీ నిర్మించి ఇవ్వడం కల్ల అన్నారు. నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి టీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఉద్యోగ నియామకం, భర్తీపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మండల నూతన అధ్యక్షుడు మొసర్ల మధుసూధన్‌రెడ్డి, నంగునూరు మండల అధ్యక్షుడు చెలికాని మల్లేశం, టీడీపీ నాయకులు అలసాని రాజశ్రీ, గుండు భూపేశ్, దరిపల్లి చంద్రం ,తాటికొండ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



వర్గల్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బాలేష్‌గౌడ్

కేసీఆర్‌వి మోసపూరిత వాగ్దానాలు

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి బాలేష్‌గౌడ్

వర్గల్ : టీఆర్‌ఎస్ ప్రజలకు మోసపూరితమైన వాగ్ధానాలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి బాలేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం వర్గల్ మండల కేంద్రంలో బీజేపీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు చేసిన ఉద్యమంలో బీజేపీది కీలకపాత్ర అన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, మోసాలను, ప్రజా వ్యతిరేకవిధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. 2019లో తెలంగాణలో బీజేపీ రావడం ఖాయమన్నారు. సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలన్నారు. ఆ రోజున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంరెడ్డి, జిల్లా విస్తరక్ కిరణ్‌కమార్, మండల ఇన్‌చార్జి జయలక్ష్మి, బేటి బచావ్ కన్వీనర్ విజయలక్ష్మీ, అసెంబ్లీ నాయకులు రాములు, మండల అధ్యక్షుడు శ్రీమంతుల లక్ష్మణ్‌చారితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై

నేడు అభిప్రాయ సేకరణ

- 'ఖేడ్'లో 4 మండలాల ప్రజలతో సమావేశం

సంగారెడ్డి టౌన్: జిల్లాలోని నాలుగు మండలాల్లోని ఆయకట్టుకు సాగు నీరందించేందుకు నిర్మించతలపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుపై నేడు నారాయణఖేడ్‌లో అధికారులు ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నారు. అందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఆయా మండలాల్లో బోర్లు, వర్షాధారంగా సాగు చేసే భూములకు కాల్వల ద్వారా నీరందించేందుకు ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించిన విషయం తెలిసిందే. 19 ప్యాకేజీల్లో భాగంగా నారాయణఖేడ్, అందోల్, హత్నూర, కల్హేర్ మండలాల్లోని 38 గ్రామాలకు నీరు సరఫరా కానున్నది. ఈ ప్యాకేజీలో సంగారెడ్డి జిల్లాలోని నాలుగు మండలాలతో పాటు మెదక్ జిల్లాలోని 8 మండలాలకు లబ్ధి చేకూరనున్నది. మల్లన్నసాగర్ నుంచి సింగూర్ ప్రాజెక్టు వరకు ప్రధాన కాల్వను తవ్వనున్నారు.

బ్యాంకు ఖాతాలోకే ఉపాధి 'కూలి'

- బ్యాంకుల ద్వారానే చెల్లింపు
- ఉపాధి కూలికి ఆధార్ లింకు
- సెప్టెంబర్ 10 నుంచి ప్రక్రియ ప్రారంభం

సిద్దిపేట రూరల్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో మరోమార్పు చోటుచేసుకోనుంది. నగదురహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు మరోఅడుగు ముందుకేయనున్నారు. ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలకు చెల్లించే కూలి (డబ్బు)లను ఇక నుంచి బ్యాంకుల ద్వారానే చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కూలీల నుంచి బ్యాంకుఖాతా నంబర్లు తీసుకుని, వాటికి ఆధార్ అనుసంధానం చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో కూలీల బ్యాంకుఖాతా, ఆధార్ కార్డు నంబర్ సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. బ్యాంకు ఖాతా లేని వారికి ఆ గ్రామం పరిధిలోని బ్యాంకులో అకౌంట్ తీయించనున్నారు.

జిల్లాలో ఈజీఎస్ పథకం కింద 4,18,493 మంది కూలీలు ఉన్నారు. ఇందులో కోర్ బ్యాంక్ సిస్టమ్ (సీబీఎస్) 2,36,842 మంది కూలీలు, డిపార్ట్‌మెంటల్ ఆఫ్ పోస్టల్ (డీవోపీ) 1,34,348, మొత్తం 3,71,190 మంది బ్యాంకు, పోస్ట్ ఆఫీసుల ద్వారా డబ్బులు తీసుకుంటున్నారు. మిగతా 47,303 మంది కూలీలు పనులకు హాజరుకావడం లేదు. 15 ఏళ్ల నుంచి కొనసాగుతున్న ఉపాధిహామీ పథకం మొదట్లో శాఖ అధికారులే కూలీలకు వేతనాలు చెల్లించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని పోస్టాఫీసుల ద్వారానే కూలీలకు వేతనాలు చెల్లించారు. పోస్టాఫీస్ చెల్లింపులు ప్రభుత్వ లెక్కల్లో చిక్కుముడిగా మారింది.



ఉపాధిహామీ పథకం పనిచేస్తున్న కూలీలు (ఫైల్)

అందుకే బ్యాంకు ద్వారా చెల్లించి ఆధార్ నంబర్‌కు అనుసంధానం చేయడంతో ఓ కూలీ పనిదినాలు చెల్లించిన మొత్తం ఎంత అనే వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. అందులో భాగంగా సెప్టెంబర్ 10 నుంచి పక్కాగా బ్యాంకు ఖాతాల్లోనే వేతనాలు జమ చేసేందుకు కూలీకి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నారు.

బ్యాంకు చెల్లింపుల ద్వారా అక్రమాలకు చెక్ పెట్టొచ్చనేది ప్రభుత్వ ఆలోచన. ఇక నుంచి కూలీలు పోస్టాఫీసుల చుట్టూ తిరగాల్సిన పనుండదు. అకౌంట్లో పడగానే కూలీ మొబైల్ నంబర్‌కు మెసేజ్ వస్తుంది.

కోరిన వారికి పోస్టాఫీస్‌లోనే..

కూలీల అనుకూలతను బట్టి వారు కోరితే పోస్టాఫీస్‌లోనే ఖాతాను కొనసాగించే విధంగా చర్యలు తీసుకుంటారు. మొత్తానికి ఆన్‌లైన్ విధానంలోనే ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలనేది ప్రభుత్వ లక్ష్యం.

కొనసాగుతున్న సేకరణ

ఈనెల ఒకటి నుంచి కూలీల వివరాల సేకరణ కొనసాగుతుంది. బ్యాంకు ఖాతా, ఆధార్‌తో పాటూ ఖాతాలేని వారికి బ్యాంకు ఖాతా తెరిపిస్తూ వివరాలు నమోదు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ జాబ్‌కార్డుకలిగిన ప్రతికూలీకి సంబంధించిన సమాచారం నమోదు చేస్తున్నారు. కొత్త జిల్లాల నుంచి కూలీల వివరాలు త్వరగా పూర్తి చేసేందుకు బ్యాంకులకు ఆదేశాలిచ్చారు. ఆయా గ్రామాలకు సర్వీసు బ్యాంకు అధికారులు ఖాతా, ఆధార్ వివరాలు సేకరించి వారి డెటాబెస్‌లో నమోదు చేయాల్సిందిగా సూచించారు. ఆధార్ సీడింగ్ పూర్తయ్యాక అధికారులు పరిశీలించి ఏపీవో లాగిన్‌లో పంచాయతీల వారీగా నమోదు చేయాల్సి ఉంటుంది.

ప్రగతి భవనాలు.. రైతు వేదికలు

- జిల్లాలో 22 మండలాలు, 93 క్లస్టర్లు
- భవనాల నిర్మాణానికి స్థలాల పరిశీలనలో రెవెన్యూ అధికారులు
- రైతు సమాఖ్యల ఏర్పాటు

సిద్దిపేట రూరల్ : రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికలకు తెరతీసింది. సాగు భూమిని క్లస్టర్లుగా ఏర్పాటు చేసి అదికారుల సేవలను మరింత చెరువలోకి తెనుంది. రైతులు వేసుకునే పంటలు, వాటి ధరలు, ఇతర అంశలు చర్చించుకునేందుకు క్లస్టర్‌కు, మండలానికి ఓ ప్రగతి భవనం నిర్మించేందుకు ప్రభుత్వం రంగం సిద్దం చేసింది. జిల్లాలోని 22 మండలాల్లో 93 క్లస్టర్లను ఏర్పాటు చేసింది. ప్రగతి భవనాలు నిర్మించేందుకు స్థలాలు కేటాయించాలని సంబంధిత మండల తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో వారంలో స్థలం కేటాయించి సంబంధిత నివేదికలు కలెక్టర్‌కు అందించాలని సూచించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలోగా ప్రగతి భవనాల నిర్మాణం పూర్తిచేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి రైతు సమాఖ్య సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తును మొదలుపెట్టింది. ఈ కమిటీల్లో రైతులు, ఉద్యోగ విరమణ పొందిన వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్తవేత్తలు సభ్యులుగా ఉంటారు.

రైతు రాజు కావాలంటే పండించిన పంటకు రైతే ధర నిర్ణయించాల్సి ఉంటుంది. ఈక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులపై ప్రత్యేక దృష్టి సారించింది. రైతులు రుణమాఫీ చేసిన వెంటనే వారి కోసం నూతన పథకాన్ని ప్రవేశపెట్టింది. రైతు ఎదుర్కొంటున్న పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ఎకరాకు రూ.4వేల చొప్పున ప్రభుత్వం ఇచ్చేందుకు కృషి చేస్తోంది. ఇందుకు అవసరమైన సర్వేను పూర్తి చేసిన విషయం తెలిసిందే. కొంత మంది రైతులను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి క్లస్టర్‌కు వ్యవసాయ అధికారిని నియమించనుంది. రైతులకు సాగుపై ప్రత్యేక శిక్షణలు, కలుపు నివారణకు, ఎరువుల వినియోగానికి అవగాహన సదస్సులు, రైతు పండించిన పంటకు ధర నిర్ణయించుకునేందుకు వీలుగా ప్రతి క్లస్టర్‌కు ఒక ప్రగతి భవనం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి మండలానికి రూ.25 లక్షలతో ఒక ప్రగతి భవనం నిర్మించి క్లస్టర్‌స్థాయి సమాచారం మండల ప్రగతి భవనంలో పొందుపరుస్తారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు క్లస్టర్‌లో పరిష్కారం కాకుంటే మండలస్థాయి వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేసేందుకు ఈ భవనాలు ఉపయోగపడుతాయి. క్లస్టర్, మండలాల్లో భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించాల్సిందిగా ఇప్పటికే రెవెన్యూ అధికారులకు సూచనలిచ్చినట్టు తెలిసింది.



(ఫైల్)

22 మండలాల్లో క్లస్టర్లు

జిల్లాలోని 22 మండలాల్లో సుమారు 93 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ఐదు వేల ఎకరాలకు ఒక క్లస్టర్, ప్రతి క్లస్టర్‌కు వ్యవసాయ విస్తీర్ణ అధికారిని నియమిస్తారు. రైతులకు అధికారులు అందుబాటులో ఉండి సాగుకు అవసరమైన సలహాలు సూచనలు ఇస్తారు. ఇప్పటికే ఏఈవోలు సర్వే పూర్తి చేసి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు స్థలాల పరిశీలనలో ఉన్నారు. క్లస్టర్‌కు, మండలస్థాయి భవనాలకు 20 గుంటల స్థలం కేటాయించి, సంవత్సరంలోపు నిర్మాణాలు పూర్తి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

రైతు గ్రామ కమిటీలు

రైతులను సంఘటితం చేయాలనేది ముఖ్యమంత్రి ఆలోచన. రైతు సంఘాల సమాఖ్యలు ఏర్పాటు చేసి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. క్లస్టర్ అధికారుల సూచనలను రైతులకు అందించేందుకు గ్రామ కమిటీ కృషి చేస్తుంది. రైతులు పండించిన పంటకు మద్దతు ధర నిర్ణయం, పండించిన పంట ధాన్యం గోదాముల్లో నిల్వచేసేందుకు, ధరల వివరాలు ఎప్పటికప్పుడు రైతులకు సమాచారం ఇచ్చేందుకు రైతు కమిటీలు ముఖ్య పాత్ర పోషిస్తాయి.

ఆంధ్రజ్యోతి

6

సిద్దిపేట

సిద్దిపేట • బుధవారం 23 ఆగస్టు 2017

దుబ్బాక । తొగుట । దౌల్తాబాద్ । మిరుదొడ్డి । చేర్యాల । కొమురవెల్లి

సినిమాలు

సిద్దిపేట

బాలాజీ	లై
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

దుబ్బాక

శ్రీనివాస	జయ జానకి నాయక

చేర్యాల

బాలాజీ	లై



విమోచనా దినాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

• బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రోశయ్య



విలేకరులతో మాట్లాడుతున్న రోశయ్య, శ్రీనివాస్ తదితరులు

తొగుట: తెలంగాణ విమోచనా దినం సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రోశయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తొగుటలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఉద్యమం సమయంలో హామి ఇచ్చిన కేసీఆర్ అధికారంలోకి వచ్చా విస్మరించారన్నారు. కాగా, సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగుర వేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆయనవెంట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు హన్మంతరెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పర్శరాములు, నాయకులు రాజయ్య తదితరులున్నారు.

స్వచ్ఛ తెలంగాణకు కృషిచేయాలి: ఎంపీడీవో



వెంకట్రావ్‌పేటలో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

తొగుట: స్వచ్ఛ తెలంగాణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో రాజిరెడ్డి అన్నారు. మంగళవారం తొగుట మండలం వెంకట్రావ్‌పేటలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఆదిశగా ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. గ్రామంలో మరుగుదొడ్డి నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయనవెంట సర్పంచ్ అంజమ్మ, ఉప సర్పంచ్ లక్ష్మణ్, ఏపీవో కిషన్, ఎఫ్ఏ నవీన్ తదితరులున్నారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు

మిరుదొడ్డి: మిరుదొడ్డి మండలం జంగపల్లి గ్రామంలో మంగళవారం జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో, మాదన్నపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మీజిల్, రుబెల్లా వ్యాక్సిన్ టీకాలను భూంపల్లి పీహెచ్‌సీ సిబ్బంది వేశారు.

మరుగుదొడ్డి లబ్ధిదారులకు చెక్కుల అందజేత



లబ్ధిదారులకు చెక్కును పంపిణీచేస్తున్న లింగంగౌడ్

మిరుదొడ్డి: మంగళవారం మిరుదొడ్డి మండలం అందెగ్రామంలో ఐహెచ్‌హెచ్ఎస్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకున్న లబ్ధిదారులకు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బుర్రలింగంగౌడ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామంలో ఇప్పటి వరకు సుమారు 86మందికి చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ సోమేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులున్నారు.

'సీపీఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వమే రద్దు చేయాలి'

తొగుట: సీపీఎస్‌ను రద్దుచేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీరకాయల తిరుపతి అన్నారు. మంగళవారం తొగుట మండలం గుడికందుల పాఠశాలలో సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీపీఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న నిర్వహించనున్న సామూహిక సెలవుకు మద్దతు ప్రకటించాలని కోరారు. పాత పింఛన్ విధానం ఉద్యోగుల హక్కు అన్నారు.

ఎండిపోతున్న హరితహారం మొక్కలు

• పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

చేర్యాల: చేర్యాల పట్టణంలోని జనగామ-సిద్దిపేట ప్రధాన రహదారిపై నిర్మించిన డివైడర్లలో మొక్కలు పెంచడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రెండేళ్ల క్రితం నిర్మాణం పూర్తయిన డివైడర్లలో ఎర్ర మట్టి పోసి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, ఎమ్మెల్సీ బోడకుంటి మొక్కలు నాటి మొదటి విడత హరితహారాన్ని ప్రారంభించారు. కానీ మొక్కల పరిరక్షణకు చర్యలు తీసుకోకపోవడంతో మేకలకు ఆహారంగా మారాయి. సర్పంచ్ అరుణ తిరిగి గన్నేరు మొక్కలు నాటారు. అవి ఏపుగా ఎదుగుతున్న క్రమంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణం కోసం డివైడర్లను కూల్చి, మొక్కలను తొలగించారు. జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి చేర్యాల పట్టణ సుందరీకరణకు మినీ పార్కులతో పాటు మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులను ఆదేశించారు. మూడో విడత హరితహారం కార్యక్రమానికి రోడ్డుకిరువైపులా, డివైడర్ల మధ్యలో నాటేందుకు మొక్కలను అందించి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉంచారు. వాటిలో 2వేల మొక్కలను గుర్జకుంట వాగు సమీపం నుంచి అవెన్యూ ప్లాంటేషన్ చేశారు. సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు మరిన్ని రోజులు పట్ట నుండటంతో డివైడర్ల మధ్య మొక్కలు నాటే పరిస్థితి లేకపోవడంతో పట్టణానికి అందించిన మొక్కలను మండలంలోని వీరన్నపేటకు తరలించాలని అధికారులు నిర్ణయించారు. అక్కడికి సైతం చేర్చకపోవడంతో జీపీ కార్యాలయ ఆవరణలోని మొక్కలు ఎండిపోతున్నాయి. ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి దెబ్బతిన్న డివైడర్లను మరమ్మతుచేసి మొక్కల పెంపకం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



పంచాయతీ ఆవరణలో ఎండిపోతున్న మొక్కలు

ఆర్టీసీ కార్మికుల సామూహిక నిరాహార దీక్ష

• సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

దుబ్బాక: రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ దుబ్బాక డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతిరెడ్డి, సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం దుబ్బాక డిపో ఎదుట సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. 2017 ఏప్రిల్ 1 నుంచి రావాల్సిన పేస్కేలుపై కమిటీ వేయాలని కోరారు. జాప్యం అయిన దానికి 30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, డిపోలో అదనంగా పెంచుతున్న కిలోమీటర్లను కుదించి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్‌చేశారు. ప్రతి కార్మికుడికి నెలకు మూడు రోజుల సెలవులను మంజూరు చేయాలన్నారు. ఈ దీక్షలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గోపాల్, రమేష్, అనంతరావు, సత్యం, అ నిల్‌కుమార్, లక్ష్మన్‌రావు, లింగం, వెంకటయ్య, రాజ య్య, నర్సింలు, శ్రీకాంత్, శ్రీనివాస్, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.



డిపో ఎదుట దీక్ష చేస్తున్న నాయకులు

మా డిమాండ్లను పరిష్కరించాలి

గ్రామీణ డాక్ సేవకుల డిమాండ్

చేర్యాల: తమ న్యాయపర్చైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మంగళవారం చేర్యాల సబ్-పోస్టాఫీసు ఎదుట గ్రామీణ డాక్ సేవకులు ధర్నా చేశారు. యూనియన్ డివిజన్ అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ, తమ విధులను 8గంటలకు కుదించి, సివిల్ స ర్వెంట్ హోదా కల్పించాలన్నారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలని, టార్గెట్‌ల పేరిట బలవంతపెట్టడం, వేధించడాన్ని నిలిపివేయాలని, అర్హులందరికీ పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జీడీఎస్‌లు యాదయ్య, ఆనంద్, చంద్రమౌళి, రాజేందర్, శంకర్, యాదగిరి, లక్ష్మినారాయణ, రాములు, వీరన్న, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



ధర్నాచేస్తున్న గ్రామీణ డాక్ సేవకులు

చెట్ల కింద విద్యాబోధన

తరగతి గదుల నిర్మాణ నిధుల కోసం ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి వినతి

చేర్యాల: చేర్యాల మండలం వీరన్నపేట ప్రభుత్వ జడ్పీఎస్ఎస్ పాఠశాలలోని ఓ తరగతిగదితో పాటు వరండా పైకప్పు నేలకూలడంతో మంగళవారం పాఠశాల ఆవరణలోని చెట్లకింద, వరండాలో విద్యాబోధన చేపట్టారు. పలువురు విద్యార్థులను తల్లితండ్రులు పాఠశాలకు పంపించలేదు. నూతన భవన నిర్మాణానికి సుమారు ఏడేళ్ల క్రితమే నిధులు మంజూరయ్యాయి. అయితే భవన నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ స్లాబు పోసి అర్థాంతరంగా నిలిపివేశాడు. జిల్లా విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయించి ఇబ్బందులు తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు. కాగా, అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ మంగళవారం సర్పంచ్ వల్లూరి శ్రీనివాస్, గ్రామస్థులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందించారు. వారం రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



చెట్ల కింద పాఠాలు వింటున్న విద్యార్థులు

ఆంగ్లంలో ఉచిత బోధన

దుబ్బాక: అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఎన్ఆర్ఐ శ్రీరాంప్రతాప్ దుబ్బాకలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆంగ్లంలో ఉచితంగా బోధనను అందిస్తున్నారు. బోధన తరగతులను మంగళవారం దుబ్బాక సీఐ నిరంజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాంప్రతాప్‌ను సీఐ అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, హెచ్ఎం పుష్పవేణి, శ్రీరాం తిలక్, పర్స రవీందర్, చాంద్‌మియా తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనకు హాజరైన కస్తూర్బా ప్రత్యేకాధికారి

చేర్యాల: విధి నిర్వహణలో సమయ పాలన పాటించకుండా వ్యవహరిస్తూ పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న చేర్యాల కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారి సల్మా మంగళవారం ఎట్టకేలకు ప్రార్థనలో పాల్గొన్నారు. గతంలో ఆమె ప్రార్థనకు హాజరు కాకపోవడమే కాకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న తీరుపై ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి విద్యాశాఖాధికారులు విచారణ చేపట్టిన విషయం విదితమే. ఈమేరకు ఆమె మంగళవారం ప్రార్థనకు హాజరయ్యారు. అంతేకాకుండా ఏప్రిల్ నెలకు సంబంధించిన కాస్మోటిక్ చార్జీలనూ అందిస్తానని విద్యార్థులకు చెప్పినట్లు తెలిసింది.

'సకాలంలో రుణాలు చెల్లించాలి'

చేర్యాల: స్త్రీ నిధి రుణాలు పొందిన డ్వాక్రా మహిళలు సకాలంలో బకాయిలు చెల్లించాలని స్త్రీ నిధి సిద్దిపేట జిల్లా మేనేజర్ మారుతి సూచించారు. కొమురవెల్లి మండలం కిష్టంపేట, గురువన్నపేట, పోసాన్‌పల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రూ.1.77లక్షలు రికవరీ చేశారు. కొమురవెల్లి మండలంలో బకాయిలు అధికంగా ఉన్న క్రమంలో వసూలుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆయనవెంట జిల్లా అసిస్టెంట్ మేనేజర్ మదర్, హుస్నాబాద్ ఏరియా మేనేజర్ అశోక్, కొమురవెల్లి ఏపీఎం నర్సింహులు, సీసీలు పద్మ, నర్సయ్య, యాకయ్య తదితరులున్నారు.

బస్సు ఏర్పాటుకు వినతి

చేర్యాల: సిద్దిపేట నుంచి అంకిరెడ్డిపల్లి మీదుగా చేర్యాలకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త బీరుకూరి మనోహర్ మంగళవారం సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. బస్సు సౌకర్యం లేక గ్రామస్థులు ఇబ్బందులుపడుతున్నార న్నారు. ఈ మార్గం ద్వారా దుద్దెడ టోల్‌గేట్ పన్ను నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు.

సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

చేర్యాల: గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ముత్యం నర్సింహులు, మాచర్ల ఆంజనేయులు, ఆకుల కనకయ్య, గుడాల చంద్రయ్య, బూరగోని శ్రీనివాస్, బయ్యారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి'

చేర్యాల టౌన్: చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్-పెద్దమ్మ గడ్డ రోడ్డును విస్తరించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నబోయిన స్వామి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, అంగడి బజారు నుంచి పెద్దమ్మగడ్డ కాలనీ వరకు రోడ్డు ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆయనవెంట భూమయ్య, బియ్య శ్రీనివాస్, నాగరాజు, శ్రీశైలం, నాగేశ్, మాజీద్, మాచర్ల అనిల్, వెంకటేశ్ తదితరులున్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

• ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ కార్యదర్శి శేషు

సిద్దిపేట రూరల్: ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయాలని టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి జి.శేషు డిమాండ్‌చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం సిద్దిపేట డిపో ఎదుట ఒక రోజు సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో శేషు మాట్లాడుతూ, ప్రభుత్వం ఆర్టీసీని విస్మరించిందన్నారు. అదనంగా పెంచుతున్న కిలోమీటర్లను తగ్గించాలని డిమాండ్‌చేశారు. వోడీ విధానాన్ని రద్దు చేసి, అర్హత గల కార్మికులకు పదోన్నతులు కల్పించాలన్నారు. అన్ని కేటగిరీల్లోని ఖాళీలను రెగ్యులర్ పద్ధతిన భర్తీ చేయాలని కోరారు. ప్రతి కార్మికుడికి నెలలో మూడు రోజులు సెలవులు ఇవ్వాలన్నారు. సకల జనుల సమ్మెకు సంబంధించిన వేతనం మంజూరుచేస్తూ, సమ్మెలో పాల్గొన్న కార్మికులకు సెలవులుగా ప్రకటించాలన్నారు. అవుట్ సోర్సింగ్, అద్దె బస్సు విధానాలను వెంటనే రద్దు చేసి రెగ్యులర్ సిబ్బందిని నియమించి, సంస్థ బస్సులను నడపాలని డిమాండ్ చేశారు. ఎంటీడబ్ల్యూ చట్టం ప్రకారం డబుల్ డ్యూటీకి డబుల్ వేతనం ఇవ్వాలని కోరారు. 2017 ఏప్రిల్ నుంచి కమిటీని నియమించి పేస్కేల్ అమలు చేయాలని, లేదంటే జూపాయికి 30శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శోభన్, కార్యదర్శి లక్ష్మణ్ దీక్షకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ సిద్దిపేట డిపో కార్యదర్శి రాజయ్య, అధ్యక్షుడు లోహిత్ రావు, నాయకులు ఐఎస్ రెడ్డి, మల్లేశం, భాస్కర్, మగ్దూమ్, అశోక్, పవన్ కుమార్, జి.అశోక్, దామోదర్‌రెడ్డి, నర్సింలు, షాదుల్, నట్రాజ్, ఆంజనేయులు, భాను, రమాకాంత్, నారాయణ పాల్గొన్నారు.


సిద్దిపేట డిపో ఎదుట దీక్ష చేస్తున్న నాయకులు

'డబుల్' ఇళ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

సిద్దిపేట రూరల్: సిద్దిపేట మండలం ఇర్కోడ్ గ్రామంలో ఇల్లు లేని, అర్హులైన 25మంది డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు మంగళవారం స్థానిక ఎర్రన్న గుట్ట వద్ద సిద్దిపేట మండలం ఎంపీపీ ఉపాధ్యక్షుడు కొటగిరి శ్రీహరిగౌడ్ స్థలాన్ని పరిశీలించారు. మండల సర్వేయర్‌తో సర్వే చేయించి 2ఎకరాల 10గుంటల భూమిని ఇళ్ల నిర్మాణానికి కేటాయించినట్లు ఎంపీపీ తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేస్తారన్నారు. ఆయనవెంట పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ వేణు, సర్వేయర్ మూబ్ తదితరులున్నారు.

'ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణను ఆపాలి'

సిద్దిపేట అర్బన్: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ వ్యవస్థను ప్రైవేటు పెట్టుబడిదారులకు కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గోపాలస్వామి కోరారు. బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సిద్దిపేటలో చేపట్టిన సమ్మెకు సీఐటీయూ ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ బ్యాంకుల్లో మొండి బకాయిలు బడా కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడి దారులవేనన్నారు. అలాంటి వారి పై చర్యలు తీసుకోకుండా బ్యాంక్ ఉద్యోగులపై కక్ష పూరితమైన చర్యలు చేపట్టడం సరికాదని గోపాలస్వామి అన్నారు. కార్యక్రమంలో రాజు, శ్రీను, రేవంత్, ప్రభు తదితరులు పాల్గొన్నారు. కాగా, బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ పూర్తి మద్దతిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తెలిపారు.

'ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి'

సిద్దిపేట అర్బన్: కేంద్ర ప్రభుత్వ వైఖరితో జీడీఎస్‌కు అన్యాయం జరుగుతున్నదని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ డాక్ సేవకులు సిద్దిపేటలో చేపట్టిన సమ్మెకు మంగళవారం ఆయన మద్దతు తెలిపారు. జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలన్నారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం, వేధించడం ఆపాలన్నారు. కేంద్ర మంత్రి సుజనాచౌదరి దృష్టికి, టీడీపీ ఎంపీల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి వివరిస్తానన్నారు. పోస్టల్ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వ నెరవేర్చాలన్నారు. సమ్మెకు టీడీపీ పూర్తి మద్దతిస్తున్నదన్నారు. ప్రతాప్‌రెడ్డివెంట టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం, టీడీపీ పట్టణాధ్యక్షుడు దరిపల్లి శ్రీనివాస్, గట్టు శ్రీను, ఎండి.అహ్మద్, దండు ఎల్లయ్య తదితరులున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని 'ఐకేపీ' వినతి

• అంచనాల కమిటీ చైర్మన్‌కు వినతిపత్రం ఇచ్చిన సిబ్బంది

సిద్దిపేట రూరల్: ఇందిరా క్రాంతి పథకం ద్వారా మండల కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ సోలిపేట రామలింగారెడ్డికి మంగళవారం సంఘం నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్, అటెండర్లు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం చాలీచాలనివిగా ఉన్నాయన్నారు. సమ్మె చేపట్టి ఏడు రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం తగదన్నారు. వినతిపత్రాన్ని సమర్పించిన వారిలో నాయకులు భాస్కర్, బాల్‌నారాయణ, బాలరాజు, శ్రీనివాస్ తదితరులున్నారు.


రామలింగారెడ్డికి వినతిపత్రమిస్తున్న ఐకేపీ సిబ్బంది

ఆలయాల్లో పూల మొక్కలు పెంచాలి: ఓఎస్‌డీ

సిద్దిపేట రూరల్: గ్రామాలల్లోని ఆలయాల్లో పూల మొక్కలను పెంచాలని సిద్దిపేట ఓఎస్‌డీ బాల్‌రాజ్ సూచించారు. మంగళవారం సిద్దిపేట మండలం మిట్టపల్లి గ్రామంలోని కాసువాగు హన్‌మాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయన మొక్కలను పంపిణీచేసి, ఆలయ ఆవరణలో నాటారు. ప్రభుత్వం హరితహారం ప్రజలకు మొక్కలను ఉచితంగా అందిస్తున్నదని ఓఎస్‌డీ అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మల్లేశం, హనుమాన్ సేవా సమితి సభ్యులు మహేందర్, రాజు, నరేశ్, మహేశ్, రంజిత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

22వ వార్డు ప్రజలకు చెత్త బుట్టల పంపిణీ

సిద్దిపేట కల్చరల్: 22వ వార్డులో కౌన్సిలర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం వార్డు ప్రజలకు చెత్త బుట్టలను పంపిణీ చేసి మాట్లాడారు. చెత్త సేకరణకు వచ్చే మున్సిపల్ వాహనంలోనే చెత్తను వేయాలని ఆయన సూచించారు. క్లీన్ సిటీగా మార్చడానికే మంత్రి హరీశ్‌రావు తడి, పొడి చెత్తకు వేర్వేరుగా బుట్టలను పంపిణీ చేస్తున్నారన్నారు.

దివ్యాంగుల సంక్షేమ సంఘం

సిద్దిపేట రూరల్: దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఖమ్మంపల్లి బాలయ్య, ఉపాధ్యక్షులుగా కట్కూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా మేడోజి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా పిట్టల రాములు, ప్రచార కార్యదర్శిగా కస్తూరి రాజు, సహాయ కార్యదర్శిగా కుమార్, కోశాధికారిగా గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మహిళా దివ్యాంగుల జిల్లా అధ్యక్షురాలుగా పందుల బాలమణి, ఉపాధ్యక్షురాలుగా గంగులోతు సరితలను ఎన్నుకున్నారు.

బస్సుల కోసం బైఠాయించిన విద్యార్థులు

సిద్దిపేట రూరల్: సమయానికి ఆర్టీసీ బస్సులు నడపాలని డిమాండ్‌చేస్తూ విద్యార్థులు మంగళవారం రోడ్డుపై బైఠాయించారు. సిద్దిపేట మండలం పుల్లూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సకాలంలో రాకపోవడంతో సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని ముస్తాబాద్ రహదారిపై ఉన్న బండచర్లపల్లి స్టేజీ వద్దకు చేరుకుంటున్నామని, అక్కడకూడా బస్సులు ఆపకపోవడంతో కళాశాల, పాఠశాలలకు చేరుకోవడానికి ఇబ్బందులెదుర్కొంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు. సుమారు గంట పాటు విద్యార్థులు రాస్తారోకో చేయడంతో రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న సిద్దిపేట రూరల్ ఎస్‌ఐ సతీశ్ సంఘటనా స్థలానికెళ్లారు. ఆర్టీసీ అధికారులతో ఎస్‌ఐ మాట్లాడారు. పుల్లూరుకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసి, బస్సును సకాలంలో నడిపేలా చూస్తామని ఆర్టీసీ అధికారులు హామీ ఇవ్వడంతో విద్యార్థులు రాస్తారోకో విరమించారు.


పుల్లూరు వద్ద బైఠాయించిన విద్యార్థులు

'సోలార్ ప్లాంట్‌లో అక్రమ తొలగింపులు ఆపాలి'

నంగునూరు: నర్మెట సోలార్ ప్లాంట్ కార్మికులను అక్రమంగా తొలగించడం దారుణమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రేవంత్ కుమార్ అన్నారు. మంగళవారం నర్మెట సోలార్ ప్లాంట్ ఎదుట వేతనాలు చెల్లించి, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ రెండో రోజు ధర్నా కొనసాగించారు. కార్మికులకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ప్లాంట్ యాజమాన్యం నిర్లక్ష్యంతో 30 కార్మిక కుటుంబాలు వీధినపడ్డాయన్నారు. మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో పాటు వారిని అక్రమంగా తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

ఎస్ఎస్‌వై, శివాజీ యూత్ యోగా శిక్షణ

సిద్దిపేట టౌన్: ఎస్ఎస్‌వై, శివాజీ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా అన్నపూర్ణేశ్వర ఆలయంలో యోగా శిక్షణనిస్తున్నట్లు ప్రతినిధులు అశోక్‌జీ, నేతి కైలాసం, కృష్ణ, శిఖర్‌రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచించారు.

'మట్టి వినాయకున్ని పూజిద్దాం'

సిద్దిపేట కల్చరల్: ప్రజలంతా మట్టితో చేసిన వినాయక ప్రతిమలనే పూజించాలని అమరనాథ అన్నదాన సేవా సమితి ట్రస్టు అధ్యక్షుడు చీకోటి మధు సూచించారు. మంగళవారం రావిరాజు హనుమాన్ ట్రస్ట్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ట్రస్టు తరఫున ఈ సంవత్సరం కూడా సుమారు పది వేల మట్టి విగ్రహాలను 24న ఉదయం 10 గంటలకు కొత్త వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సభ్యులు గోపిశెట్టి శరభయ్య, పీఆర్‌వో మాంకాల నవీన్, అయిత రత్నాకర్, ఉప్పల భూపతి, రమేశ్, ప్రభాకర్, లింగమూర్తి, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

'పట్టణ సమస్యల్ని పరిష్కరించాలి'

సిద్దిపేట మున్సిపాలిటీ: సిద్దిపేట పురపాలిక పరిధిలో నెలకొన్న పారిశుధ్య సమస్యల్ని అధికారులు వెంటనే పరిష్కరించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాడి మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పారిశుధ్య సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల్లో అవినీతి జరుగుతోందని ఆరోపిస్తూ వాటికి నిరసనగా బీజేపీ నగర శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాలో ఆయన మాట్లాడారు. పట్టణంలో డ్రైనేజీ నిర్వహణాలోపంతో దోమలు వ్యాప్తిచెందుతున్నాయన్నారు. మిషన్ భగీరథలో భాగంగా తవ్విన గుంతలను పూడ్చకపోవటంతో చిన్న పిల్లలు అందులో పడుతున్నారన్నారు. సెల్లార్ల కూల్చివేతల్లో పక్షపాతం వహించారని విమర్శించారు. ఈ సమస్యలపై అధికారులు స్పందించకుంటే బీజేపీ తరఫున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్ యాదవ్, నాయకులు గుండ్ల జనార్దన్, అంబడిపల్లి శ్రీనివాస్, దాబా నరేష్, ప్రకాశ్, మహిపాల్‌రెడ్డి, శివరాత్రి నగేష్, గోపినాథ్‌రెడ్డి, శేఖర్, తిరుపతి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

జాక్టో జిల్లా స్టీరింగ్ కమిటీ

సిద్దిపేట రూరల్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటాలు నిర్వహించడానికి రాష్ట్ర జాక్టో (జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ యాక్షన్) పిలుపు మేరకు మంగళవారం ఎన్జీవో భవన్‌లో ఎస్టీయూ, టీటీఎఫ్, టీపీఆర్టీయూ, టీటీయూ, టీడీటీఎఫ్, టీజీహెచ్ఎంఏ తదితర 16 సంఘాల సమావేశంలో జిల్లా స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో జాక్టో ఆధ్వర్యంలో 28న పట్టణంలో ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు జాక్టో ప్రతినిధులు తెలి పారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జైన సత్యం, రంగారావు, రామస్వామి, రాజులు, గౌరారెడ్డి, ప్రవీణ్‌కుమార్, నర్సింగరావు, వెంకటేశం, చంద్రభాను, మహేష్‌కుమార్, భూపాల్, సుదర్శన్, నర్సింలు, కనకయ్య, అజీజ్, వేణు, అంజయ్య, భిక్షపతి, హుస్సేన్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'దళిత వాడల సమస్యలు పరిష్కరించాలి'

చిన్నకోడూరు: దళితవాడ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేవీపీఎస్ నాయకుడు బెజ్జంకి సంపత్ మంగళవారం ఎంపీడీవో జావర్‌ఖాన్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఆయనవెంట నాయకులు బాబు, రైతు సంఘాల నాయకులు రాపోల్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

వృద్ధులకు న్యాయపరమైన అంశాల వివరణ

సిద్దిపేట రూరల్: ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా స్థానిక పబ్లిక్ సర్వెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన్‌లో సోమవారం రాత్రి న్యాయసేవాసమితి సమావేశంలో వయోవృద్ధులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, న్యాయపరమైన అంశాలను జిల్లా ఆరో అదనపు జడ్జి ప్రతిమ వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య, సత్యనారాయణ, పరమేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కేసీఆర్ రైతు వ్యతిరేకి'

చిన్నకోడూరు: సీఎం కేసీఆర్ రైతు వ్యతిరేకి అని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు విమర్శించారు. మంగళవారం చిన్నకోడూరులో ఆయన మాట్లాడారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉందన్నారు. టీఆర్ఎస్ మాటలతోనే కాలం వెళ్లదీస్తున్నదన్నారు. సమావేశంలో నాయకులు అజ్జు యాదవ్, అంబటి నరేశ్, పల్లె రాజు, ఉడుత ఎల్లయ్య పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా 'మొసర్ల'

చిన్నకోడూరు: చిన్నకోడూరు మండల టీడీపీ అధ్యక్షుడిగా మొసర్ల మధుసూదన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బంగారు పతకం విజేతకు అభినందనలు



విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

కోహెడ: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించిన మండలంలోని శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి శారదను మంగళవారం పాఠశాల సిబ్బంది అభినందించారు. మండల క్రీడా సమాఖ్య అ. ధ్వర్యంలో శారదకు పతకం వేసి ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వామి, జడ్పీటీసీ లక్ష్మణ్, సర్పంచ్ జగన్‌రెడ్డి, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, పీఈటీ పుష్పలత, ఎంఈవో సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

కేజీబీవీలో 98ఖాళీలు

కోహెడ: మండలంలోని తంగళ్లపల్లి కేజీబీవీలో 6వ నుంచి 10వ తరగతి వరకు 98ఖాళీలు ఉన్నాయని ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి మాయాదేవి తెలిపారు. 6వ తరగతిలో 28, 7వ తరగతిలో 25, 8వ తరగతిలో 23, 9వతరగతిలో 5, 10వ తరగతి 17ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

26న మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక

మద్దూరు: ఈ నెల 26న స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి ఆటల పోటీలకు విద్యార్థుల ఎంపిక ఉంటుందని ఎంఈవో నర్సింహారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అండర్ 14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ జట్లను ఎంపిక చేయనున్నట్లు వివరించారు. పిల్లలు బోనఫైడ్, ఆధార్‌కార్డుతో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో పీడీ కుమార్, పీఈటీలు ఇంతియాజ్, విష్ణు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో కులం పేరుతో దూషించిన వ్యక్తులు ?

మద్దూరు: కులం పేరుతో దూషించారని రేబర్తి గ్రామ సర్పంచ్ అందె భూపతి చేసిన ఫిర్యాదు మేరకు మద్దూరు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ నెల 18న మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం అనంతరం సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరితో పాటు వంగపల్లి గ్రామానికి చెందిన దొంతి రాజిరెడ్డి, దొంతి బుచ్చిరెడ్డి కులం పేరుతో దూషించినట్లు అందె భూపతి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. మంగళవారం ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకుని సిద్దిపేటలోని ఏసీపీ కార్యాలయానికి తరలించినట్లు తెలిసింది.

ఒకే టీకాతో రెండు వ్యాధులు నయం

మద్దూరు: ఒకే టీకాతో రెండు వ్యాధులకు చికిత్స అందుతుందని సర్పంచ్ శ్రీలత తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 9నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలకు టీకా లు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాజయ్య, ఏఎన్‌ఎంలు నిర్మల, జ్యోతి, ఉపాధ్యాయులు స్వర్ణకుమార్, సుహాసిని, సరళ, సరోజనిదేవి, కనకయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

మరమ్మతు పనులు పరిశీలించిన జడ్పీ 'వైస్'

హుస్నాబాద్ రూరల్: మండలంలోని ఉమ్మాపూర్ మహాముద్రం గండి మరమ్మతు పనులను జడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి మంగళవారం పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట నాయకులు తిరుపతిరెడ్డి, రాంరెడ్డి, నీటిపారుదలశాఖ డీఈఈ, ఏఈ తదితరులు ఉన్నారు.



గండి పూడ్చే పనులను పరిశీలిస్తున్న రాజారెడ్డి

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలి
- డీజే సౌండ్స్ నిషేధం: సీఐ శ్రీనివాస్‌జీ

హుస్నాబాద్ రూరల్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎవరైనా శాంతిభద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ జీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై ప్రజాప్రతినిధులు, మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు డీజే సౌండ్ నిషేధమన్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలన్నారు. మసీదులు, చర్చీల వద్ద మండపాలు ఏర్పాటు చేయరాదని సూచించారు. విగ్రహాలు ప్రతిష్ఠించే ముందు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నా



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌జీ

రు. మండపాల్లో పేలుడు పదార్థాలు ఉంచరాదని సూచించారు. ఎవరైనా బలవంతంగా చందాలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మండపాల్లో మైకు ఏర్పాటు చేసుకనే వారు వంద రూపాయల చలానా కట్టి డీఎస్పీ నుంచి అనుమతి పొందాలన్నారు. సమావేశంలో ఎస్‌ఐ సంజయ్, నగర పంచాయతీ చైర్మన్ చంద్రయ్య, ఎంపీపీ భూక్య మంగ, కౌన్సిలర్లు సారయ్య, అన్వర్, లక్ష్మి, రామేశ్వర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి మల్లేశం పాల్గొన్నారు

అక్కన్నపేటలో పీస్ కమిటీ సమావేశం

అక్కన్న పేట: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్‌జీ అన్నారు. మంగళవారం అక్కన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ప్రజాప్రతినిధులు, మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ పాపయ్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయన్న, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణ, సర్పంచులు వసంత, రాంచంద్రం, యాదమ్మ, సత్యవతి, నాయకులు శ్రీశైలం, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి





క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

కోహెడ: స్థానిక జడ్పీహెచ్‌లో మంగళవారం మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను ఎంపీపీ ఉప్పులస్వామి, జడ్పీటీసీ లక్ష్మన్, సర్పంచ్ జగన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు మార్చి ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం మండల క్రీడా సమాఖ్య అధ్యక్షుడు, ఎంఈవో సత్యనారాయణ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించి గ్రామానికి, మండలానికి వన్నె తేవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, పీడీ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం: ఎంపీపీ

అక్కన్న పేట: క్రీడలు మానసికోల్లాసం పొందవచ్చని హుస్నాబాద్ ఎంపీపీ భూక్య మంగ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన అక్కన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వసంత, ఎంపీటీసీ సమ్మయ్య, హెచ్‌ఎం గంగాధర్, పీఈటీ వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

బెజ్జంకి: ఎస్‌జీఎఫ్ మండలస్థాయి పోటీలను స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపీపీ దామోదర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో పావణి ఎంపీటీసీ కవిత, లక్ష్మణ్, పీడీ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

కోహెడ: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం శనిగరం, తంగళ్లపల్లి, కోహెడ, రాచంద్రాపూర్, వింజపల్లి, వరికోలు, మైసంపల్లి గ్రామాల్లో సభ్యత్వ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. తంగళ్లపల్లి హైస్కూల్లో కర పత్రాన్ని విడుదల చేశారు. సెప్టెంబర్1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉపాధ్యాయులు సాముహిక సెలవులు పెట్టాలని కోరారు. 398 వేతనంపై పనిచేసిన ఉపాధ్యాయులకు నేషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. ప్రతి ఉన్నత పాశాలకు తెలుగు, హిందీ, పీడీ పోస్టులను మంజూరు చేసి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీ ఇంద్రసేనారెడ్డి, జిల్లా కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, శివాజీ, చంద్రశేఖర్, అశోక్, మహేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులతో ఇబ్బందులు

హుస్నాబాద్ టౌన్: మిషన్ భగీరథ పనులతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డీసీసీ అధికార ప్రతినిధి లింగమూర్తి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపులైన్ల కోసం గుంతలు తీసి మట్టిని రోడ్డుపై వేయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. పైపులైన్ల కోసం తీసిన కందకాలను పూడ్చి రోడ్డు రోలర్‌తో తొక్కించాలన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి నాగారం రోడ్డులో జరుగుతున్న మిషన్ భగీరథ పనుల నాణ్యత పూర్తిగా లోపించిందని ఆరోపించారు. ఈ పనులను పర్యవేక్షించాల్సిన ఆర్‌అండ్‌బీ నగర పంచాయతీ విభాగం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ శివయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్, డీసీసీ కార్యదర్శి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

అక్కన్న పేట: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడా లని సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గోవర్ధనగిరి గ్రామంలో ఆ యన మొక్కలు నాటారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద రెండు మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమ, కార్యదర్శి సరస్వతి, ఉప సర్పంచ్ కరుణాకర్ పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పంపిణి

కోహెడ: మండలంలోని శ్రీరాములపల్లిలో సర్పంచ్ బాల్‌రాజ్ మంగళవారం ప్రతి ఇంటికీ ఐదు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించాల న్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ వద్ద పడిగాపులు

కోహెడ: దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో మంగళవారం కోహెడ ఎస్‌బీఐ శాఖ తెరచుకోలేదు. దీంతో లావాదేవీలు నిలిచి పోయాయి. ఇవేమి తెలియని వృద్ధులు పెన్షన్ కోసం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం వరకు బ్యాంకు ముందు పడిగాపులు కాశారు. స్థాని కులు బ్యాంకు ఉద్యోగుల సమ్మె గురించి తెలియజేడంతో నిరాశతో వెను దిరిగారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

బెజ్జంకి: విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటి వరకు సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం విడుదల చేయలదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తాటికొండ రవి ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు భరత్, సాయి, రాజు, అనిల్, సీఐటీయూ మండల కార్యదర్శి శ్రీనివాస్, లింగం తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	ఫిదా
యాదగిరి	నేనే రాజు నేనే మంత్రి
తూప్రాన్	
వెంకటేశ్వర	జయ జానకి నాయక

ఘనంగా వెంకట్రామిరెడ్డి జయంతి

గజ్వేల్: రెడ్డి హాస్టల్ వ్యవస్థాపకులు రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి జయంతిని గజ్వేల్‌లో రెడ్డి ఐక్యవేదిక నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మల్లారెడ్డి గార్డెన్స్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి మాట్లాడారు. కార్య క్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

సామూహిక సెలవు నిరసనను జయప్రదం చేయండి

గజ్వేల్ అర్బన్: సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగుల సామూహిక సెలవు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ యూనియన్ ఈఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్‌తో కలసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, శ్రీనివాస్, నాగరాజు, జయపాల్, దిలీప్, సాగర్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్‌లో..

జగదేవ్‌పూర్: సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ ఈఏ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్ పిలుపునిచ్చారు. మంగళవారం జగదేవ్‌పూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. నాయకులు రాజు, నాగరాజు, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కల పరిరక్షణ అందరి బాధ్యత

మర్కుక్: మొక్కల పరిరక్షణ అందరి బాధ్యత అని గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు అన్నారు. రెండు రోజుల క్రితం మండలంలోని పాముల పర్తి, మర్కుక్ గ్రామాల్లో పింపిణీ చేసిన మొక్కలను ఆయన పరిశీలించారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ పంపిణీ చేసిన మొక్కలు ప్రతి ఇంటి వద్ద కనబడాలన్నారు. సమావేశంలో గడ ఎంపీడీవో జయదేవ్, ఇందిర క్రాంతి పథం ఏరియా కోఆర్డినేటర్ ప్రశాంత్, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ గీత, ఉపసర్పంచ్ నవనీత, ఏపీఎం సత్యం, సీసీలు రమేశ్, ఉమాదేవీ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

గజ్వేల్/రాయపోల్: మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ మంగమ్మ, జడ్పీటీసీ వీరమణి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం చెట్లనర్సంపల్లిలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్ర మంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మన్నె స్వామి, సర్పంచ్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలుస్తాం: ఎంపీ

గజ్వేల్: టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తామని మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 5వ వార్డుకు చెందిన టీఆర్ఎస్ కార్యకర్త కిషన్ కుటుంబ సభ్యులకు మంగళ వారం రూ. 2లక్షల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్నారు. ఆయన వెంట జీపీఎస్పీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, టీఆర్ఎస్ నాయకులు నర్సింలు, రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులున్నారు.

7వ వేతన సవరణ సిఫారసులను అమలు పరచాలి

గజ్వేల్: కేంద్రప్రభుత్వం 7వ వేతన సవరణ సిఫారసులను బహిర్గతం చేసి, అమలు పరచాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గజిటెడ్ అధ్యాపకుల సంఘం కార్యదర్శి ఎంఏ మాలిక్ డిమాండ్ చేశారు. యూజీసీ వేతనాలు పొందే అధ్యాపకులకు వేతనాలు అమలు చేయకపోగా, వాటిని బహిర్గతం చేయకపోవడంపై కేంద్రకమిటీ పిలుపుమేరకు గజ్వేల్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, అధ్యాపకులు రమేశ్, రమేశ్‌బాబు, పద్మజ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి చెక్కు అందజేత

కొండపాక: మండల కేంద్రానికి చెందిన బొద్దుల భాస్కర్ గతేడాది నీటిలో మునిగి మృతి చెందాడు. భా స్కర్ టీఆర్ఎస్ సభ్యత్వం తీసుకోవడంతో బీమా చేయిం చారు. దీంతో రూ. రెండు లక్షల పరిహారం మంజూరైం ది. ఇందుకు సంబంధించిన చెక్కును ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం మృతుడి సోదరుడు నగేశ్‌కు హైదరాబాద్‌లో అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కనకయ్య ఉన్నారు. కష్టకాలంలో అండగా నిలిచిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు బాధిత కుటుంబం, ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి

ములుగు: రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తుందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ములుగులో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యూనియన్‌లో సభ్యత్వం పొందిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రతినిధులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనార్దన్‌రెడ్డి విజయం కోసం నిబద్ధతతో పని చేశామన్నారు. 2016-17వ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ములుగు, మర్కుక్ మండలాలకు చెందిన



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్న ఇంద్రసేనారెడ్డి

24మంది విద్యార్థులకు నెట్‌బాల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి అవార్డులు, నగదు బహుమతిని అందజేశారు. అనంతరం బాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇదే తరహాలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేస్తే తన సొంత ఖర్చులతో సన్మాన సభ నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిద్దిరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శినిగా శ్రీనివాస్, మరి కొందరు సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు భాస్కర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎంఈవో వెంకటేశ్వర్‌గౌడ్, జగదేవ్‌పూర్, వర్గల్ మండలాల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, హెచ్ఎం కల్పనాదేవీ, ఉపాధ్యాయులు శిరీష, శ్రీనివా స్, ఈవీఎన్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎస్ఐ మన్నె స్వామి

గజ్వేల్/రాయపోల్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని దౌల్తాబాద్ ఎస్ఐ మన్నెస్వామి సూచించారు. మంగళవారం దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువజన సంఘాలు, ప్రజలు కలసిమెలసి వేడుకలు జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. వినాయకుడి మండపాలకు విద్యుత్ అధికారుల అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద భజనలు, పూజలు మాత్రమే చేసుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే పనులు చేయరాదని సూచించారు. ఎక్కడైనా ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవ


దౌల్తాబాద్‌లో పీస్ కమిటీ సమావేశం

ని హెచ్చరించారు. సమావేశంలో ఏఎస్ఐ బిక్యానాయక్, సర్పంచ్ ఆదివేణుగోపాల్, మాజీ సర్పంచ్ భద్రయ్య, టీఆర్ఎస్ నాయకుడు చంద్రం పాల్గొన్నారు.

కొనసాగుతున్న రుబెల్లా వ్యాక్సినేషన్

కొండపాక: మండలంలో రుబెల్లా టీకా కార్యక్రమం కొనసాగుతోంది. మంగళవారం వివిధ గ్రామాల్లో 374 మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారావు హెచ్ఈవో లింగమూర్తి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. బొబ్బాయిపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఏఎన్ఎం మంగ, అంగన్‌వాడీ టీచర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు వ్యాక్సినేషన్ కేంద్రాలను డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ నర్సింలు మంగళవారం పరిశీలించారు. కుకునూర్‌పల్లి, తిప్పారం గ్రామాల్లో ఆయన పర్యటించారు.

అభివృద్ధికి సహకరించాలి

గజ్వేల్/రాయపోల్: గ్రామాభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని ముబారస్‌పూర్ సర్పంచ్ శివమ్మ కోరారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం ముబారస్‌పూర్‌లో రూ. 13లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవన నిర్మాణ పనులకు ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ లింగం, నాయకులు రవి, లక్ష్మణ్, రామచంద్రం పాల్గొన్నారు.

హజ్‌యాత్ర ముస్లింల జీవితంలో పవిత్రమైనది


తాజొద్దీన్ కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న వంటేరు

గజ్వేల్: హజ్‌యాత్ర ముస్లింల జీవితంలో పవిత్రమైనదని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ నుంచి హజ్‌యాత్రకు వెళ్తున్న తాజొద్దీన్ కుటుంబ సభ్యులను మంగళ వారం ఆయన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ముస్లిం తన జీవితంలో ఒక్కసారైనా హజ్‌యాత్రకు వెళ్లాలని కోరుకుంటారన్నారు. కార్యక్రమంలో పట్టణ విభాగం అధ్యక్షుడు మథిన్, జిల్లా ఉపాధ్యక్షుడు విరాసత్‌అలీ, మండల అధ్యక్షుడు ఎల్లయ్య, నాయకులు మహిపాల్, శ్రీనివాస్, షరీఫొద్దీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్

కొండపాక: పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంపల్లికి చెందిన శ్రీకాంత్ నియమితులయ్యారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యారంగ నిర్లక్ష్యంపై తిప్పికొడతామన్నారు.

భూ రికార్డులను సరిచేసుకోవాలి: సర్పంచ్

ములుగు: రైతులు తమ భూ రికార్డుల్లో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సర్పంచ్ కైలాసం సూచించారు. మంగళవారం ములుగు పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ భూముల రికార్డులు సరిచేయడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నా రని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు నరేశ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాడి రైతులకు క్యాన్ల పంపిణి

కొండపాక: మండలంలోని దుద్దెడ గ్రామంలో మంగళవారం హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో 150 మంది పాడి రైతులకు స్టెయిన్‌లెస్ స్టీల్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ మల్లేశం మాట్లాడుతూ పాడి రైతులు రూ. 10 చెల్లించి సభ్యత్వం పొందితే రూ. 2 లక్షల ప్రమాద బీమా వస్తుందన్నారు. కార్యక్రమంలో దుద్దెడ పాల సేకరణ కేంద్రం ప్రతినిధి సురేష్, సూపర్‌వైజర్ పరమేశ్వర్‌రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన

గజ్వేల్/రాయపోల్: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని, వాటినే వాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని దౌల్తాబాద్ ఐకేపీ ఏపీఎం బాల్‌రాజ్ అన్నారు. మంగళవారం ఐకేపీ సెర్ఫ్ కార్యాలయంలో వీవో లీడర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరసరాల పరిశుభ్రతకు కృషి చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఏలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలస్థాయి నుంచే క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలి

ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక: పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో నైపుణ్యం పొంది గొప్ప క్రీడాకారులుగా పేరు తెచ్చుకోవాలని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. స్కూ ల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొండపాకలోని వేద ఇంటర్నేషనల్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాలురకు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ క్రీడలు ఏకాగ్రతను పెంచుతాయన్నారు. చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమారు 500 మంది విద్యార్థుల్లో 84 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పీడీ, పీఈటీలు మురళీధర్, లక్ష్మణ్‌రావు, సతీష్, గంగాభవాని, సంతోషి పాల్గొన్నారు.

కులవృత్తి దూరమైంది..

కూలీ బతుకే మిగిలింది

- కళలకు కాలం చెల్లడంతో వీధినపడ్డ దాసరి కులస్థులు
- వెంట్రుకల సేకరణతో ఉపాధి పొందుతున్న మహిళలు
- ఇబ్బందుల మధ్య కాలం వెళ్లదీస్తున్న దాసరులు



ఇల్లిల్లూ తిరిగి వెంట్రుకలను సేకరిస్తున్న దాసరి మహిళలు

తూప్రాన్‌రూరల్: ముఖానికి రంగులేసుకొని తంబూరలు పట్టుకొని చిందులు వేస్తూ వీధి బాగోతాలు, యక్షగానాల ప్రదర్శనలిస్తూ ప్రజలను మైమరపించి మెప్పించి జీవనం గడుపుకునే దాసరోళ్లకు కుల వృత్తి దూరమైంది. మారుతున్న కాలానుగుణంగా వీధి బాగోతాలకు ఆదరణ కరువైంది. దీంతో అవి కనుమరుగయ్యాయి. దాసరి కులస్థుల బతుకులు ఆగమై రోడ్డునపడ్డారు. జీవనోపాధి కోసం కూలీబాట పడుతున్నారు. మగవారు వంటపాత్రల (బాసండ్ల) మూటలను సైకిళ్లపై పెట్టుకొని ఊరూరు తిరుగుతూ అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇక ఆడవారు ఇల్లిల్లూ తిరిగి తల వెంట్రుకల సేకరణ చేపడుతూ, బాసండ్లు, దువ్వెన్లు, పక్కపిన్నీసులను, సవరాలను తయారుచేసి అమ్ముతూ చాలీచాలని కూలి డబ్బులతో కాలం వెల్లదీస్తున్నారు. వీరంతా కొన్ని యేళ్ల నుంచి కులవృత్తికి దూరమై వలస బతుకులకు అలవాటుపడ్డారు. పొద్దున లేవగానే దాసరి కులానికి చెందిన మహిళలు గ్రామాల్లో తిరుగుతూ వెంట్రుకలు తీసుకుంటాం, బాసండ్లు ఇస్తాం అంటూ కాలనీల్లో తిరగుతుంటారు. మహిళల నుంచి తలలో నుంచి రాలిపోయిన వెంట్రుకలను తీసుకొని దానికి బదులుగా వంటసామాన్లను, అలంకరణ వస్తువులను ఇస్తుంటారు. ఇలా సేకరించిన పొడవాటి వెంట్రుకలతో సవరాలు తయారు చేసి వెంట్రుకలు తక్కువగా ఉండే మహిళలకు వంద రూపాయలకొకటి లెక్కన అమ్ముతూ ఉంటారు. మిగాతా వెంట్రుకలను ఎక్కువగా సేకరించి హైదరాబాద్‌కు వెళ్లి కిలో లెక్కన అమ్మకొని వస్తారు. కిలో వెంట్రుకలు అమ్మితే రూ. 2వేలు వస్తాయట. అలా నెలకు రెండు కిలోల వరకు వెంట్రుకలను జమ చేసి అమ్ముతూ ఆ డబ్బులతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. తూప్రాన్, మనోహరబాద్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఈ దాసరి కులస్థులు ఉన్నారు. వీరంతా కులవృత్తులను మరిచిపోయి ఇతర ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వెతుక్కొని జీవనం గడుపుతున్నారు. చేగుంట మండలానికి చెందిన దాసరి మహిళలు తూప్రాన్, మనోహరబాద్ మండలాల్లోని ప్రతి గ్రామంలో తిరుగుతూ వెంట్రుకల సేకరణ చేస్తున్నారు. మహిళల నుంచి సేకరించిన వెంట్రుకలతో విగ్గులు, సవరాలు తయారవుతాయి. అలాగే హెయిర్ ప్లాంటేషన్‌కు ఇవి పనికొస్తాయి. ఇంకా అనేక రకాలుగా ఉపయోగపడతాయి. ఊరూరు తిరిగి వెంట్రుకలను సేకరించేవారికి కూలి డబ్బులే దక్కుతుండగా వాటిని కొనుగోలు చేసే వారికి మాత్రం లాభాల పంట పండుతోంది. మహిళల ఊడిన వెంట్రుకలు కొన్ని కుటుంబాలకు కూడు పెడుతుండడం గొప్ప విషయమే. ఉపాధి మార్గాల్లో వెంట్రుకల సేకరణ కూడా ప్రధాన అంశంగా మారిపోయింది.

సవరాలను అల్లుతూ పూటగడుపుకుంటున్నాం



మాది బాగోతాలు వేసి పొట్టపోసుకునే కులం. కానీ కులవృత్తి అంతరించిపోవడంతో నానా ఇబ్బందులుపడుతున్నాం. బతుకుదెరువుకు బజారున పడ్డాం. పొద్దున లేవగానే ఊర్లల్లో వెంట్రుకలను సేకరించి వాటితో సవరాలు తయారు చేసి అమ్ముకంటూ జీవిస్తున్నాం. రోజుకు వంద రూపాయలు కూడా కూలీ పడ్తలేదు. నెలంతా తిరిగితే రెండు కిలోల వెంట్రుకలు కూడా జమకావు. వాటిని అమ్మితే మూడు వేల రూపాయలు వస్తాయి. ఈ వృత్తే మాకు అలవాటయింది. సవరాలను అమ్ముతూ ఎలాగోలా బతుకు ఈడుస్తున్నాం. ప్రభుత్వం మాకు ఏదైనా ఉపాధి కల్పించాలి.

- దాసరి గంగమ్మ

సర్కారు బతుకుదెరువు చూపించాలి



మావి వలసబతుకులయ్యాయి. రోజూ ఐదారు గ్రామాల్లో తిరిగి వెంట్రుకలను సేకరించుకొస్తాం. వాటితో ఆడవారికి సవరాలను తయారు చేసి అమ్ముకుంటాం. ఈ పనితో రోజుకు రూ. వంద కూడా కూలీ దక్కడం లేదు. ఏదో మాకు వచ్చిన పనిని చేస్తున్నాం. ఈ పని తప్ప మాకు వేరే పని తెలియదు. కుల వృత్తి దూరమై బతుకులు ఆగమయ్యాయి. ప్రభుత్వం మా గరీబోళ్లకు సాయం చేయాలే. మాకు, మా పిల్లలకు బతుకు దెరువును చూపించి ఆదుకోవాలి.

-దాసరి లక్ష్మి

పూజలు అందుకునేందుకు వినూత్నమైన రూపాల్లో రుపుదిద్దుకున్న గణేశుడి ప్రతిమలు అంతటా సిద్ధమయ్యాయి. విగ్రహాలను భక్తులు ఇప్పటికే అడ్వాన్సులు ఇచ్చి బుక్ చేసుకున్నారు. ఈ నెల 25న రాత్రి మండపాల్లో విగ్రహాలు కొలువుదీరనున్నాయి. ఇక నిర్వాహకులు మండపాలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. సిద్దిపేటలోని ప్రధాన రహదారులైన హైదరాబాద్, మెదక్, కరీంనగర్ రోడ్లల్లో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చాలామంది విగ్రహాలను మండపాల వద్దకు తరలించారు. భారీ విగ్రహాలను ఏర్పాటు చేసేవాళ్లు విగ్రహాన్ని ముందస్తుగానే తెచ్చి తర్వాత మండపం ఏర్పాటు చేస్తున్నారు. తొమ్మిది రాత్రులు 21 రకాల పత్రాలతో లంబోదరుడికి పూజలు చేసేందుకు భక్త జనం సిద్ధమయ్యారు. జై బోలో గణేశ్ మహారాజ్‌కీ అంటూ కాలనీలు మార్మోగనున్నాయి.

- సిద్ది పేట రూరల్



సిద్దిపేటలోని విక్రయ కేంద్రంలో హంసపై కూర్చొని ఉన్న వినాయక విగ్రహాలు

వినాయక.. కొలువుదీరనున్నాడిక!



సిద్దిపేటలో భారీ విగ్రహాన్ని ఆసక్తికరంగా చూస్తున్న పిల్లలు

- అంతటా ముమ్మరంగా ఏర్పాట్లు
- మండపాల నిర్మాణంలో బిజీగా ఉన్న నిర్వాహకులు
- వినూత్న రూపాల్లో లభ్యమవుతున్న విగ్రహాలు
- కొన్ని చోట్ల ఇప్పటికే విగ్రహాల తరలింపు
- విక్రయకేంద్రాలకు తరలివస్తున్న జనం

పెద్దశంకరంపేట : వినాయక చవితి సందర్భంగా పెద్దశంకరంపేటలో విగ్రహాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. గతంలో దూర ప్రాంతాలకు వెళ్లి ప్రజలు ప్రతిమలు కొనుగోలు చేసే వారు. ప్రస్తుతం మాత్రం స్థానికంగానే లభిస్తున్నాయి. హైదరాబాద్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలను తీసుకొచ్చి వ్యాపారులు పెద్దశంకరంపేటలో విక్రయిస్తున్నారు. పలు రూపాల్లో అందంగా ఉన్న విగ్రహాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. లాల్‌బాగ్, అష్టవినాయక్, గరుడ, నంది వాహనంపై కూర్చున్న వినాయకుల విగ్రహాలతో పాటు వివిధ రూపాల విగ్రహాలు పేటలో దొరుకుతున్నాయి. పెద్దశంకరంపేట, అల్లాదుర్గం, రేగోడు, టేక్మాల్, పాపన్నపేట, కల్హేర్ తదితర మండలాల గ్రామాల నుంచి వినాయక విగ్రహాలను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. కాగా చిన్న పాటి వినాయకుల ధర రూ.150 నుంచి లభిస్తున్నాయి. పెద్ద విగ్రహాలు రూ. రెండు వేల నుంచి రూ. ఎనిమిది వేల మధ్య లభిస్తున్నాయి. ఈ సారి వ్యాపారం బాగా సాగుతోందని వ్యాపారులు శివ, సాయి హుస్సేన్ తెలిపారు.



విక్రయానికి సిద్ధంగా ఉన్న వినాయక ప్రతిమలు





వినూత్న రూపాల్లో గణేశుడి విగ్రహాలు

రాగి పాత్ర.. ఆరోగ్య ప్రదాత

- రాగి పాత్ర ద్వారా వ్యాధులు నివారించవచ్చు
- రాగి చెంబులో నిలువ ఉంచిన నీటిని తాగితే చాలా ప్రయోజనాలు

అక్కన్నపేట: మనకు నీటి ద్వారానే ఎక్కువ వ్యాధులు సంక్రమిస్తాయి. అలాంటి రోగాలు మన దరి చేరకుండా రాగి పాత్ర ఆరోగ్య ప్రదాతలా పనిచేస్తుంది. రాగి పాత్రలోగాని, రాగి చెంబులోగాని నిలువ ఉంచిన నీటిని తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు చేకూరుతోంది. ప్రస్తుత రోజుల్లో నీటి శుద్ధికి చాలామంది వాటర్ ఫిల్టర్లను వాడుతున్నారు. కానిపూర్వ కాలంలో రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీటినే తాగేవారు. ఎందుకంటే ఆ నీరు సహజంగా శుద్ధి అయ్యేది. రాగి పాత్రలో నీటిని నిల్వ ఉంచితే అందులోని సూక్ష్మ జీవులు ఇట్టే నాశనం అవుతాయి. రాత్రంతా రాగి పాత్రలో నిల్వ ఉన్న నీటిని ఉదయాన్నే తాగడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆయుర్వేదం కూడా చెబుతున్నది. కఫ, వాత, పిత్తా దోషాలను సమన్వయం చేసేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. శరీంలోని వివిధ అవయవాల పనితీరు మెరుగు పరిచేందుకు రాగి పాత్ర ఎంతగానో సహకరిస్తుంది.

- రాగి పాత్రలోని నీటిని తాగడం వల్ల కడుపులో మంట తగ్గుతుంది. అల్సర్లు తగ్గడానికి జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడటానికి కాలేయం, కిడ్నీల పనితీరు మెరుగు పడటానికి దోహదపడుతుంది.
- బరువు తగ్గాలనుకునే వారు రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీరు తాగడం ప్రయోజకరం. శరీరంలో పేరుకు పోయి కొవ్వును కరిగించేందుకు ఇది దోహం చేస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడేలా సహాయపడుతుంది.
- గాయాలు త్వరగా మారడానికి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి కొత్త కణాల ఉత్పత్తికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా కడుపులో ఏర్పడ్డ గాయాలు మానేందుకు సహాయపడుతుంది.
- వృద్ధాపచాయాలు త్వరగా రాకుండా కాపాడుతుంది.
- చర్మవ్యాధుల బారిన పడకుండా, రక్తహీనత తగ్గించడానికి ఉపకరిస్తుంది. కీళ్ల నొప్పులు రాకుండా కాపాడుతుంది.
- ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంచుతుంది. థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగు పడేందుకు ఈ నీరు ఎంతో దోహదపడుతుంది.
- రక్త పోటును నియంత్రణలో ఉంచుతుంది.
- క్యాన్సర్ వచ్చే ముప్పును కూడా ఇది తగ్గిస్తుంది. ఇందులో యాంటి యాక్సిడెంట్ గుణాలు క్యాన్సర్‌కు కారణమయ్యే కణాలతో పోరాడుతాయి.



పొలం వద్ద జర భద్రం



- వర్షాకాలంలో పంట పొలాల వద్ద పొంచి ఉన్న ప్రమాదాలు
- అవగాహన లోపంతో బలవుతున్న రైతులు
- జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు దూరం

అక్కన్నపేట: వేలాడే తీగలు, కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు తేలిన స్టాటర్లు, మోటర్లకు కట్టే ఇనుప తీగలు పంట పొలాల రక్షణ కోసం వేసే విద్యుత్ కంచెలు ఇలా పంట చేళ్ల వద్ద విద్యుత్ రూపంలో ప్రమాదాలు పొంచి ఉంటాయి. ఖరీఫ్ పనుల మమ్మురం కావడంతో రాత్రనకా, పగలనక పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లే రైతులు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్న విద్యుదాఘాతంతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. వర్షాకాలం కావడంతో తడి నేల వల్ల విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తుంటాయి. రైతులు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో తెలుసుకుంటే చాలా మంచిది.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మరమ్మతులు చేయొద్దు

చాలా సందర్భాల్లో రైతులే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చిన్న చిన్నమరమ్మతులు చేస్తుంటారు. ఫ్యూజ్ వైర్లు వేయడం ఇందులో ఒకటి. దీని వల్ల ప్రమాదాలు చోటుచుసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ట్రాన్స్‌ఫార్మర్ల ఏబీ స్విచ్ పూర్తిగా నిలిచిపోక పోతే విద్యుత్ సరఫరా అయి ప్రమాదాలు చోటుచేసుకుంటాయి. అందువల్ల రైతులు ట్రాన్స్‌ఫార్మర్లలో మరమ్మతులు చేయవద్దు. ఒక వేళ చేయాల్సి వస్తే ముందుగా విద్యుత్‌శాఖ అధికారులకు, సిబ్బంది సమాచారం ఇవ్వాలి. ట్రాన్స్‌ఫార్మర్ల ఎర్త్‌వైపు ఎట్టి పరిస్థితుల్లోను వెళ్లవద్దు.

విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి

- రైతులు నాణ్యమైన ఐఎస్ఐ కంపెనీ మోటర్లను మాత్రమే వినియోగించాలి. ఒక ఫేస్ తీగ కాలితే మోటార్ మొత్తానికి విద్యుత్ సరఫరా అవుతుంది. ఆ సమయంలో విద్యుత్ మోటర్లకు, వాటికి కట్టిన తీగ తగిలిన షాక్‌గురయ్యే ప్రమాదం ఉంది.
- స్విచ్ ఆన్ చేసిన మోటార్ నడవక పోతే ఎట్టి పరిస్థితుల్లోను ముట్టుకోవద్దు.
- అలాంటి సందర్భాల్లో టెస్టర్ సహాయంతో మోటర్ బాడిని చెక్ చేయాలి.
- పంట పొలాల వద్ద ఉన్న మోటర్‌పై తప్పకుండా రక్షణ కవచం ఉండాలి.
- మోటర్ వర్షంలో తడవకుండా చూడాలి. ఓ షెడ్డు ఏర్పాటు చేసుకుని తడిలేని చోట మాత్రమే అమర్చుకోవాలి.
- మోటర్‌కు, స్టాటర్లకు తప్పని సరి ఎర్తింగ్ వైర్ ఏర్పాటు చేసుకోవాలి. ఏవైనా మరమ్మతులు అవసరమైనప్పుడు విద్యుత్ అధికారులకు సమాచారం ఇస్తే సరఫరా నిలిపి వేస్తారు.
- తడి చేతులతోగాని వర్షంలోకాని ఎట్టి పరిస్థితుల్లో మోటార్లు, స్టాటర్లను ముట్టుకోకూడదు.
- సాధ్యమైనంత వరకు మెకానిక్‌లతో మరమ్మతులు చేయించడం మంచిది.
- స్థంభాలు ఒరిగినా, విద్యుత్ వైర్లు కొన్ని పొరలు తెగినా విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.

పొడి ప్రదేశాల్లో స్టార్టర్ల ఏర్పాటు

- పొడిగా ఉన్న ప్రదేశంలో స్టార్లర్లను ఏర్పాటు చేసుకోవాలి.
- స్టార్టర్లకు రక్షణ కవర్లను ఎట్టి పరిస్థితుల్లోతీసివేయవద్దు. స్టార్టర్లకు బాక్సు ఏర్పాటు చేయాలి. ఫ్యూజ్ వైర్లు, ఫ్యూజులు లూజ్‌గా ఉండరాదు.
- వర్షాకాలంలో రైతులు స్టాటర్ల బాక్సుల వద్ద జాగ్రత్తగా ఉండాలి.
- స్టార్టర్లలోకి నీరు పోకుండా చూసుకోవాలి.
- స్టార్టర్ బాక్సులోకి ఎలుకలు చేరితే తీగలను కొరికే ప్రమాదం ఉంది. అందువల్ల తరచూ చెక్‌చేస్తూ ఉండాలి.

తెగిన విద్యుత్ తీగలతో జాగ్రత్త

- సర్వీస్ వైర్లు తెగినప్పుడు గుడ్డ ముక్కలు, టేపులు చుట్టి వాడతారు. కాని ఇది సరికాదు. వీలైనంత వరకు తెగని తీగలనే వాడాలి.
- మోటార్ వద్ద భూమిపైనే తీగలు పడి ఉన్న పట్టించుకోరు. తీగ ఎక్కడ చిన్నగా తెగినా నడిచేటప్పుడు లేదా ఇ్వచ్ ఆన్, ఆఫ్ చేసేటప్పుడు శరీరానికి తగిలి ప్రమాదం చోటుచేసుకుంటుంది. అందువల్ల తీగలు భూమి మీద లేకుండా చూసుకోవాలి.
- విద్యుత్ స్థంబాల చుట్టూ చెట్లు లేకుండా జాగ్రత్తపడాలి. లైన్ వెళ్లే చోట కొమ్మలు తగులుతూ ఉంటే ప్రమాదకరం. చెట్ల కొమ్మలు.. టూ ఫేజ్ తీగలకు తగిలితే మంటలు లేస్తాయి. ఇది ప్రమాదకరం.

రైతులు జాగ్రత్తగా ఉండాలి



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రైతులు ఏబీ స్విచ్‌లను ఆపరేట్ చేయవద్దు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చిన్న చిన్న మరమ్మతులు రైతులే చేసుకుంటారు. ఇది చాలా ప్రమాదకరం. ఏదైనా సమస్య ఉంటే విద్యుత్ సిబ్బందికి వెంటనే తెలియజేయాలి. రైతులు మోటార్లు తడిప్రదేశంలో ఉంచడం వల్ల తరచు ప్రమాదాలు చోటుచేసుకుంటూ ఉంటాయి. కొన్ని సార్లు స్టార్టర్ ఆన్‌చేయగానే మోటార్ నడవదు. రైతులు వెంటనే మోటర్‌ను పట్టుకోవడం వల్ల ప్రమాదాలు ఏర్పడతాయి. నాణ్యమైన ఐఎస్ఐ కంపెనీ మోటర్లను మాత్రమే వినియోగించాలి. అతుకులు లేని సర్వీస్ వైర్లను ఉపయోగించాలి. రాత్రి పూట తప్పకుండా టార్చ్‌లైట్ వెంట ఉంచుకుని స్టాటర్ ఆన్, ఆఫ్ చేయాలి.

- కావలి రామచంద్రయ్య, డీఈ, ట్రాన్స్‌కో , హుస్నాబాద్

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ


1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు
2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు
6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people
7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck
8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156
9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5
10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18
11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM
13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529
14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్
15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు
16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు
17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు
18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240
19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196
21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు
22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు
23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV
24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP
25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV
26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు
27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు
28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం
29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19
30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు
31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.
32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు
33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు
34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు
35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు
36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు
37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
